# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 7

గురువారం, జూన్ 29, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ మృతి



హైదరాబాద్: తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వీ. సాయిచంద్ హఠాన్మరణం చెందారు. 39 ఏండ్ల సాయిచంద్.. బుధవారం సాయంత్రం తన కుటుంబ సభ్యులతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా కారుకొండలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్లారు. అయితే అర్ధరాత్రి వేళ గుండెపోటు రావడంతో.. చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లారు. అయితే పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయనకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. 1984 సెప్టెంబర్ 20న వనపర్తి జిల్లా అమరచింతలో సాయిచంద్ జన్మించారు. పీజీ వరకు చదువుకున్న ఆయన.. విద్యార్థి దశ నుంచి కళాకారుడు, గాయకుడిగా పేరు తెచ్చుకున్నారు.



## 'ఉస్మానియా' భవనం త్వరగా కట్టండి!

**ఆస్పత్రి దుస్థితి చూసి ఆందోళన చెందుతున్నా**

**గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ట్వీట్**

**బీజేపీ ప్రతినిధిలా గవర్నర్ వ్యాఖ్యలు..**

**కోడిగుడ్డుపై ఈకలు పీకే ప్రయత్నమే**

**గవర్నర్‌పై మంత్రి హరీశ్‌రావు ఫైర్**

హైదరాబాద్, జూన్ 28: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్న ఉస్మానియా ఆస్పత్రి దుస్థితిని చూసి ఆందోళన చెందుతున్నట్లు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఆస్పత్రికి నూతన భవన నిర్మాణం విషయంలో ప్రభుత్వం చేసిన ప్రకటనను నిలుపుకోవాలని కోరారు. ఆమె వ్యాఖ్యలపై వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ స్పందించారు. గవర్నర్ బీజేపీ ప్రతినిధిలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "శతాబ్దాలనాటి ఉస్మానియా జనరల్ ఆస్పత్రి దుస్థితిని చూసి ఆందోళన చెందుతున్నా. ఆస్పత్రికి నూతన భవన నిర్మాణంపై ప్రభుత్వం చేసిన ప్రకటన నిలుపుకోవాలి" అంటూ 'జస్టిస్ ఫర్ ఓజీహెచ్' పేరుతో ఉన్న ట్విటర్ ఖాతాలో గవర్నర్ తమిళిసై బుధవారం పోస్ట్ చేశారు. ఉస్మానియా ఆస్పత్రిలో పడకల దుస్థితి, రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఆస్పత్రి పరిసరాలకు సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు. నూతన భవన నిర్మాణానికి జాయింట్ అసోసియేషన్ గతంలో విడుదల చేసిన లేఖనూ జతచేశారు. ఆ పోస్ట్‌ను గవర్నర్ రీ ట్వీట్ చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. నూతన భవన నిర్మాణం త్వరలో చేపట్టాలని కోరారు. ఆమె ట్వీట్‌పై మంత్రి హరీశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాగా, గవర్నర్ ట్వీట్‌పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది.

- మిగతా 2వ పేజీలో



## ముస్లింలకు గవర్నర్, సీఎం బక్రీద్ శుభాకాంక్షలు

హైదరాబాద్, జూన్ 28: త్యాగాలకు ప్రతీకగా బక్రీద్ నిలుస్తుందని, మనకు కలిగిన ప్రయోజనాలను జనులందరికీ సమానంగా అందించినపుడే సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు. అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని కేసీఆర్ ఆకాంక్షించారు. బక్రీద్ త్యాగ స్ఫూర్తి, భక్తికి ప్రతీక అని తెలంగాణ గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. బక్రీద్ సందర్భంగా గవర్నర్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.







# కాంగ్రెస్‌లో అంతా ఈజీనా..?

## జూలైలోనే అభ్యర్థుల పేర్లు ఖరారు దిశగా అధిష్టానం

## అసంతృప్త జ్వాలలు ఎగిసే ప్రమాదం

### అన్నిట్లోనూ కర్ణాటక ఫార్ములా సాధ్యం కాదనే అభిప్రాయాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కొత్త చేరికలు, పార్టీ గ్రాఫ్ పెరుగుతోందనే అంచనాలు, అభిప్రాయాల నడుమ.. జోష్ మీద ఉన్న కాంగ్రెస్ పార్టీలో.. అధిష్టానం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ నిర్ణయాన్ని అమలు చేస్తే పార్టీలో అసంతృప్త జ్వాలలు ఎగిసే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ ఆ నిర్ణయం ఏంటి? అదే నిజమైతే ఏం జరుగుతుంది? వివరాలు..

**వచ్చే నెలలోనే అభ్యర్థుల పేర్లు..**

కాంగ్రెస్ విషయంలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారిన విషయం.. వచ్చే నెలలోనే తెలంగాణ అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులను ఖరారు చేస్తామని అధిష్టాన వర్గాలు పేర్కొనడం. తాజాగా మంగళవారం ఢిల్లీలో జరిగిన స్ట్రాటజీ కమిటీ సమావేశం, తెలంగాణ నేతలతో నిర్వహించిన సమావేశాల్లో రాహుల్ గాంధీ ఈ విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అయితే.. ఇలా ఎన్నికలకు మూడు నెలల ముందుగానే అభ్యర్థులను ఖరారు చేయడం వల్ల వారు క్షేత్రస్థాయిలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేసి.. ఎన్నికల నాటికి సంసిద్ధులవుతారనే అధిష్టానం ఆలోచన. కానీ.. రాజకీయ విశ్లేషకులు మాత్రం.. ఇలా చేయడం వల్ల గతంలో జరిగిన పరిస్థితులు పునరావృతం అవుతాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

'కాంగ్రెస్ పార్టీలో మండల స్థాయి నేత నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకు ప్రతి ఒక్కరూ టికెట్ ఆశిస్తారు. ఒకవేళ ముందే అభ్యర్థులను ఖరారు చేస్తే.. టికెట్ రాని వారు అసంతృప్త గళం వినిపించే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా.. వారు ఇతర పార్టీల వైపు చూసే ప్రమాదం కూడా ఉంది' అని అంటున్నారు. అదేవిధంగా.. టికెట్ రాని వారు అధిష్టానంపై ధిక్కారస్వరం వినిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు. గతంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి అనుచరులు గాంధీభవన్ దహనానికి పాల్పడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.

**సర్వేల ఆధారంగా టికెట్లు కరెక్టేనా..**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు టికెట్ల విషయంలో.. చర్చ జరుగుతున్న మరో అంశం.. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయిస్తామని ప్రకటించడం. అయితే ఈ సర్వేలు ఎవరు చేయిస్తారు? వాటి ప్రామాణికత ఏంటి? అని ఇప్పటికే పార్టీలో కొన్ని వర్గాల నుంచి వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఒకవేళ అధిష్టానమే సొంతగా సర్వేలు నిర్వహిస్తే.. పలువురు సీనియర్లను పక్కకు తప్పించాల్సి వస్తుంది. అలాంటి పరిస్థితి ఏర్పడితే వారు.. తమ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న ఇతరులకు ఎంత వరకు సహకరిస్తారు అనేది కూడా ప్రశ్నార్థకంగా మారుతందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డినే పరిగణనలోకి తీసుకుంటే.. ఆయన స్వయంగా ప్రాతినిథ్యం వహిస్తున్న మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పార్టీ వెనుకంజలో ఉందని సర్వేలు చెబుతున్నాయని.. దీనిపై రాహుల్ సైతం రేవంత్ వద్ద అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే.. ఇతర సీనియర్లు రేవంత్ పరిస్థితిని నిందిస్తూ... పార్టీకి వ్యతిరేకంగా అడుగులు వేసే ప్రమాదం ఉందనే వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి.

**అన్నిటా సాధ్యం కాని కర్ణాటక ఫార్ములా..**

తెలంగాణ ఎన్నికలకు వెళ్లే విషయంలో కర్ణాటక ఫార్ములాను అనుసరించాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించుకుంది. అక్కడ అభ్యర్థులను ముందుగానే ఖరారు చేసి.. పార్టీ నేతలందరూ ఏకతాటిపై పనిచేసేలా చేయడంలో అధిష్టానం సక్సెస్ అయ్యింది. కానీ.. తెలంగాణలో ఇందుకు భిన్నమైన పరిస్థితి. ఒక నేత అంటే మరో నేతకు గిట్టని పరిస్థితి. ముఖ్యంగా రేవంత్ రెడ్డి తీరు పట్ల పలువురు సీనియర్లు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ఇదే విషయాన్ని ఢిల్లీలో జరిగిన సమావేశంలో ప్రస్తావించడానికి ప్రయత్నించినా.. రాహుల్ వారించడంతో ఆగిపోయారు. కానీ.. క్షేత్ర స్థాయిలో మాత్రం అధిష్టానం మాటను ధిక్కరించే పరిస్థితులు ఏర్పడినా ఆశ్చర్యపోనక్కర్లేదని అంటున్నారు.

**డీకే వంటి నేతలు కరవు..**

కర్ణాటక ఫార్ములానే తెలంగాణలో అనుసరించాలని ఆలోచిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం.. కర్ణాటక మాదిరిగా.. తెలంగాణలో డీకే శివకుమార్ లాంటి వ్యక్తి లేడని గ్రహించట్లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

'కర్ణాటకలో డీకే శివ కుమార్ పార్టీ గెలుపు కోసం అన్ని రకాలుగా సహకరించారు. కొందరు అభ్యర్థుల విషయంలో ఆర్థిక వనరులు సమకూర్చారనే వార్తలు కూడా ఉన్నాయి. కానీ తెలంగాణలో అలాంటి నేతలు కనిపించట్లేదు' అనేది రాజకీయ విశ్లేషకుల వాదన. అంతేకాకుండా.. 'పార్టీ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధమయ్యే నేతలు.. తమ స్వప్రయోజనాలు, తమ వర్గం నేతలకు టికెట్ కోసం పట్టుబట్టే పరిస్థితి తెలంగాణలో ఉంది.' అనే వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో.. తెలంగాణకు ట్రబుల్ షూటర్‌గా చెప్పుకునే నేత లేరని అధిష్టానం గ్రహించాలని అంటున్నారు.

**సీనియర్లను సెట్ చేస్తే.. అంతా ఒకే..**

మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ జోష్‌లో ఉందని.. సీనియర్లను సెట్ చేస్తే.. ఆ పార్టీకి తిరుగుండదనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి. ఈ విషయంలో అధిష్టానం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు. జగ్గారెడ్డితో ప్రత్యేకంగా మాట్లాడి ఆయనలో అసంతృప్తికి ఫుల్‌స్టాప్ పెట్టిన రాహుల్ అదే రీతిలో ఇతర నేతలను బుజ్జగించేలా వ్యవహరిస్తే.. పార్టీలో లుకలుకలు సమసిపోయి.. పార్టీ గెలుపు దిశగా పరుగెత్తే అవకాశాలు మెరుగవుతాయని అంటున్నారు.

మొత్తంగా చూస్తే.. వచ్చే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం.. తెలంగాణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని.. అవసరమైతే.. అధిష్టానం నుంచి నేతలు హైదరాబాద్‌లోనే మకాం వేసి రాష్ట్ర నాయకులకు మార్గనిర్దేశం చేయాలనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

### అంతా ఢిల్లీ నుంచే... వైరి పక్షాలకు ఆయుధం..

ఢిల్లీలో జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో.. పార్టీకి మైనస్‌గా మారే నిర్ణయం.. ఇకపై ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కీలక నిర్ణయమైనా.. ఢిల్లీ స్థాయిలోనే జరుగుతుందని స్పష్టం చేయడం. అయితే ఇది.. వైరి పక్షాలకు ఆయుధంగా మారుతుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నేతలు ఢిల్లీకి గులామ్ చేస్తూ బతుకుతున్నారని వైరి పక్షాలు విమర్శించే విషయం తెలిసిందే. ఈ అపవాదు కొనసాగుతుండగానే.. మళ్లీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం వల్ల.. కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు వైరి పక్షాలకు మంచి ప్రచార అస్త్రం అవుతుందని అంటున్నారు. అంతేకాకుండా.. పార్టీలో సైతం రాష్ట్ర స్థాయి నేతలు స్వతంత్రంగా వ్యవహరించేలని పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ప్రచారం విషయంలో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాలు రూపొందించే విషయంలోనూ ఆటంకంగా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## దేశ ఖ్యాతిని చాటిన మహానేత పీవీ

**ఆర్థిక సంస్కరణలకు మారుపేరు మాజీ ప్రధాని..**


**జ్ఞాన్‌భూమి వద్ద నివాళులర్పించిన మంత్రులు, నేతలు**

**ఆయనకు భారతరత్న ఇవ్వాలి: మంత్రి తలసాని**

**నివాళులర్పించేందుకు కేసీఆర్ రాలేదెందుకు: సంజయ్**

**పీవీ పోరాట యోధుడు: ఈటల**

**గాంధీభవన్‌లో నేతల నివాళి**



హైదరాబాద్ సిటీ, జూన్ 28: ఆర్థిక సంస్కరణలకు మారు పేరుగా నిలిచిన, భారత ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని పలువురు మంత్రులు, పలు పార్టీల నేతలు కొనియాడారు. బు?ధవారం పీవీ 102వ జయంతి సందర్భంగా నెక్లెసరోడ్డులోని పీవీ ఘాట్ జ్ఞాన్‌భూమి వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పీవీ ప్రధానిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతోనే దేశం ఇప్పుడు ఆర్థికరంగంలో ఈ స్థాయిలో ఉందని, ఇది తెలుగు ప్రజలకు ఎంతో గర్వకారణం అని అన్నారు. రాష్ట్ర మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, మహమూద్ అలీ, సత్యవతి

- మిగతా 2వ పేజీలో

## కేసీఆర్ పాలనలో సురక్షితంగా రాష్ట్రం

**రాష్ట్రంలో అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**బీజేపీ పాలనలో బాగుపడింది అదానీ ఒక్కడే: హరీశ్‌రావు**



హైదరాబాద్, జూన్ 27: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా, సురక్షితంగా ఉన్నారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. తొమ్మిదేండ్లలో కర్ఫ్యూలు లేవని, అల్లర్లు లేవని గుర్తు చేశారు. రాష్ట్రంలో అనేక సమస్యలకు సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపారని వెల్లడించారు. తాము ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా ఉన్న సమయంలో అసెంబ్లీ మొదలు కాగానే నీళ్ల కోసం ఖాళీ కుండల ప్రదర్శన, కరెంటు కోసం కందెనల ప్రదర్శనతో మొదలయ్యేదని గుర్తు చేశారు. ఇప్పటికీ అనేక రాష్ట్రాల్లో ఇవి కనిపిస్తున్నాయని, తెలంగాణలో అలాంటివి కనిపించాయా? అని ప్రశ్నించారు.

మధ్యప్రదేశ్‌లో ఎరువులు దొరకక తొక్కిసలాట జరిగి ఎనిమిది మంది రైతులు చనిపోయారని, డబుల్ ఇంజిన్ సర్కార్ దుస్థితి ఇదని మండిపడ్డారు. 'తెలంగాణలో ఎరువుల కొరత ఉన్నదా? కరంటు కొరత ఉన్నదా?' అని అడిగారు. తమకు బియ్యం కావాలని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు

- మిగతా 2వ పేజీలో

# 'ఉస్మానియా' భవనం త్వరగా కట్టండి!

(మొదటి పేజీ తరువాయి)

కొందరు గవర్నర్ తీరును అభినందించగా మరికొందరు విమర్శించారు. కేంద్రం నుంచి నిధులు తేవాలని ఒకరు, గురునానక్ కాలేజీలో 4 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించాలని మరొకరు, తెలంగాణలో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా అని ఇంకొకరు స్పందించారు.

**బీజేపీ ప్రతినిధిలా మాట్లాడుతున్నారు..**

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బీజేపీ ప్రతినిధిలా మాట్లాడడం బాధాకరమని హరీశ్ అన్నారు. ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణంపై గవర్నర్ వ్యాఖ్యలు దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆమె కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య రంగంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని.. అది గవర్నర్‌కు కనిపించలేదా? అని ప్రశ్నించారు. బుధవారం కోఠిలో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. గవర్నర్ అనవసరంగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనం కట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని గుర్తు చేశారు. బీజేపీ అధికార ప్రతినిధిలాగా బురదజల్లే ప్రయత్నం చేస్తే.. తాము కూడా రాజకీయంగానే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కంటి వెలుగు, నిమ్స్‌లో కొత్త ఆస్పత్రి నిర్మాణం, మాతాశిశు మరణాలు తగ్గించడంలో రాష్ట్రం అగ్రభాగాన ఉందన్న నీతి ఆయోగ్ నివేదికలపై గవర్నర్ ఎందుకు ఒక్క ట్వీట్ కూడా చేయలేకపోయారని హరీశ్ ప్రశ్నించారు. బీఆర్ఎసపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కూడా హరీశ్ స్పందించారు. బీఆర్ఎస్ బలపడుతుందన్న భయంతోనే మోదీ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ ఎవరి ఏజెంట్ కాదని, కేవలం రైతులకు మాత్రమే ఏజెంట్ అని చెప్పారు. తాము బహిష్కరించిన వారు మాత్రమే ఇతర పార్టీల్లో చేరుతున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీజేపీ అధ్యక్షులను మార్చినా.. ప్రజలు మాత్రం బీఆర్ఎసకే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు తెలివైనవాళ్లని, సీఎం కేసీఆర్ పాలనను కాదనుకోరని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా రాష్ట్రంలో రెండో స్థానం కోసమేనని తెలిపారు. సీఎం కేసీఆర్‌కు 56 అంగుళాల ఛాతీ లేదేమో గానీ.. తెలంగాణలో ప్రతి అంగుళంపైనా అవగాహన ఉందని చెప్పారు. అంతకుముందు మంత్రి సరోజినీదేవి కంటి ఆస్పత్రి వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఫాకో మిషన్లను ప్రారంభించారు. అనంతరం కోఠిలోని తెలంగాణ వైద్యమండలిలో వైద్యులు ఆన్‌లైన్‌లో రెన్యువల్ చేసుకునేందుకు వీలుగా వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

# కేసీఆర్ పాలనలో సురక్షితంగా రాష్ట్రం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణను అడుగుతున్నాయని తెలిపారు. 'మనకంటే భౌగోళికంగా, జనాభాపరంగా పెద్ద రాష్ట్రాలు బియ్యం అమ్మండి మహాప్రభో అని తెలంగాణను అడిగే స్థితికి తీసుకెళ్లింది సీఎం కేసీఆర్ పాలన కాదా? మనం తినడమే కాదు పొరుగు రాష్ట్రాలకు తిండిపెట్టే ధాన్యాగారంగా తెలంగాణ మారింది బీఆర్ఎస్ ప్రభుత్వం వల్ల కాదా?' అని అన్నారు. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనలో అదానీ బాగుపడ్డారే తప్ప.. ఏ రంగంలో అయినా గుణాత్మక మార్పు వచ్చిందా? అని ప్రశ్నించారు.

**విమర్శలు మాకు కొత్త కాదు**

మొన్నటిదాకా బీఆర్ఎస్‌కు బలమే లేదు అన్నవాళ్లు.. ఇప్పుడు సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటన తర్వాత ఉలిక్కిపడి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మంత్రి హరీశ్ మండిపడ్డారు. దేశంలోని నీళ్లను సవ్యంగా వాడితే ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వవచ్చని, 200 ఏండ్లకు సరిపడా ఉన్న బొగ్గు నిల్వలతో 24 గంటల కరంటు ఇవ్వొచ్చని.. ఇలా అంశాల వారీగా సీఎం కేసీఆర్ మాట్లాడుతుంటే తమపై బురద జల్లుతున్నారని చెప్పారు. ఇలాంటివి కొత్త కాదన్నారు. గతంలో టీఆర్ఎస్ మొదలైనప్పుడు పాలపొంగు అని, నీటి బుడగ అని, తెలుగుదేశం ఏజెంట్ అని, కాంగ్రెస్ ఏజెంట్ అని రకరకాలుగా విమర్శలు చేశారని గుర్తు చేశారు. తాము తెలంగాణ ప్రజలకు మాత్రమే ఏజెంట్లమని చెప్పి కొట్లాడామని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ శ్వేతామహంతి, డీపీహెచ్ శ్రీనివాసరావు, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు లేదు

**అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకోలేదు**

**ఆ వార్త ఎందుకొచ్చిందో?: కిషన్ రెడ్డి**

**ఇదంతా కేసీఆర్ కుట్ర: బండి సంజయ్**




న్యూఢిల్లీ/హైదరాబాద్, జూన్ 28 : తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్‌ను మారుస్తున్నారని వస్తున్న వార్తలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి ఇచ్చి, తనకు పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అధిష్ఠానం అప్పగింబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. అధ్యక్ష పదవిలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. బుధవారం ఢిల్లీలోని ఆయన నివాసంలో కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. " బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పుపై ఇప్పటి వరకు కేంద్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ రకమైన చర్చ కూడా లేదు. అధ్యక్షుడి మార్పుపై కార్యకర్తలు ఎవ్వరు గందరగోళంలో లేరు. మీడియానే గందరగోళం చేస్తోంది. ఆ వార్త ఎందుకు వచ్చిందో, ఈ రకమైన ప్రచారం ఎందుకు జరుగుతుందో నాకు తెలియదు" అని చెప్పారు. బీజేపీలో చేరుతారనుకున్న పొంగులేటి, జూపల్లి కాంగ్రెసలో చేరుతున్నారని ప్రశ్నించగా.. ఒకరిద్దరు వెళ్లినంత మాత్రాన ఏమవుంతుందని అన్నారు. చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ హత్యకు కుట్ర వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. మరోవైపు.. "బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు వార్తలపై తరుణ్ ఛుగ్ సహా పార్టీ జాతీయ నాయకులు స్పష్టమైన ప్రకటనలు చేశారు. అయినా పార్టీ అధ్యక్ష పదవి నుంచి నన్ను మారుస్తున్నారంటూ కొన్ని మీడియా చానళ్లు వార్తలు ప్రసారం చేస్తున్నయి. ఆ వార్తలు చూసీ చూసీ మా కార్యకర్తలకు, రాసీ రాసీ మీడియాకూ అలవాటైపోయింది" అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్బూత్' కార్యక్రమంలో భాగంగా బుధవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్న పార్టీ విస్తారక్‌లకు సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా నిప్పు లేనిదే పొగరాదంటారని, కానీ నిప్పు, పొగ లేకుండానే ఏడాది కాలంగా తనను మారుస్తున్నారంటూ టీవీల్లో చూపిస్తూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. ఇదంతా కేసీఆర్ వంటి మూరు?డు చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. సొంత పార్టీని పక్కన పెట్టిన కేసీఆర్.. పక్క పార్టీల్లో పొగపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇతర రాష్ట్రాల నుంచి 650 మంది విస్తారక్‌లు తెలంగాణకు వచ్చారని చెప్పారు. వీరంతా మండలాల వారీగా పర్యటించి పోలింగ్ బూత్‌ల వారీగా పార్టీని బలోపేతం చేసే పనిలో నిమగ్నమవుతారన్నారు.బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నిన అనుమాతులను తక్షణమే విచారించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్ర?ధాని మోదీ పర్యటన జూలై నెలలోనే ఉంటుందని ఆయన తెలిపారు.






# దేశ ఖ్యాతిని చాటిన మహానేత పీవీ

(మొదటి పేజీ తరువాయి)

రాథోడ్, పీవీ తనయ, ఎమ్మెల్సీ వాణీదేవి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జ్ఞాన్‌భూమి వద్ద నివాళులర్పించారు. ప్రపంచ దేశాల్లో భారత ఖ్యాతిని పీవీ చాటారని, ఆయనకు భారతరత్న ఇవ్వాలని తలసాని డిమాండ్ చేశారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన గొప్ప నాయకుడన్నారు. పీవీని కాంగ్రెస్ అవమానిస్తే.. కేసీఆర్ ఇంకా అవమానిస్తూనే ఉన్నారని బండి సంజయ్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్రాహ్మణ ఓట్లు చీల్చేందుకే కేసీఆర్, పీవీ జపం చేశారని, ఇప్పుడు నివాళులు అర్పించేందుకు ఆయన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో ఒవైసీ సోదరులు పీవీ ఘాట్‌ను కూల్చేస్తామని హెచ్చరిస్తే కనీసం స్పందించలేదని విమర్శించారు. కేసీఆర్ మహారాష్ట్ర వెళ్లి 'అబ్ కీ బార్ కిసాన్ సర్కార్' అంటుంటే అక్కడి ప్రజలు నవ్వుకుంటున్నారని, ఆయనది 'అబ్‌కీ బార్ అబ్కారీ సర్కార్' అని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రాంత విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు పీవీ అని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. పీవీ కీర్తిని చాటేందుకు నిధులు కేటాయించామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటోందని, అయితే పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. పీవీ ఘాట్ వద్ద నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాలచారి, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణ, కాంగ్రెస్ నేత పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు ఉన్నారు. అసెంబ్లీ హాల్లో పీవీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ దేశానికి చేసిన సేవలను ఆయన స్మరించుకున్నారు. గాంధీభవన్‌లో పీవీ చిత్రపటానికి పూలమాలు వేసి కాంగ్రెస్ నేతలు మహేశ్‌కుమార్ గౌడ్, కుమార్‌రావ్ తదితరులు నివాళులు అర్పించారు.



**తెలంగాణ ఠీవి మన పీవీ: ముఖ్యమంత్రి కేసీఆర్**

"భారతదేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నర్సింహారావు కాపాడారు. ఆనాడు ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలు, ఇప్పుడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారు. తన స్థితప్రజ్ఞతతో భారతదేశాన్ని అగ్రదేశాల సరసన నిలిపేందుకు పునాది వేసిన దార్శనికుడు పీవీ, ప్రధానిగా తనదైన శైలిలో రాజనీతిని, పాలనా దక్షతను ఆయన ప్రదర్శించారు. పలు సంస్కరణలతో భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడిన ఘనత పీవీకే దక్కుతుంది. ఆయన సేవలను సమున్నతంగా గౌరవించుకునే బాధ్యత మనపై ఉంది. ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ ఠీవి మన పీవీ' ఆయన స్ఫూర్తితో దేశాభివృద్ధి దిశగా ముందుకు సాగుదాం" అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.



# లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టు ఏమైంది?

**దర్యాప్తు సంస్థల మౌనం వెనుక కారణమేంటి?.. రాష్ట్రాన్ని దోచుకుంటున్న కేసీఆర్‌ను తరిమికొట్టాలి**

**2న ఖమ్మంలో భట్టి పాదయాత్ర ముగింపు సభ.. ఆ రోజే.. రాహుల్ సమక్షంలో పొంగులేటి చేరిక: ఠాక్రే**

మోతె/హైదరాబాద్, జూన్ 28: "ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు ఏమైంది? కొంతకాలం హడావుడి చేసిన దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనం దాల్చాయి?" అని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ప్రశ్నించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బుధవారం 105వ రోజు సూర్యాపేట జిల్లా మోతె మండలంలో కొనసాగింది. ఈ సందర్భంగా మామిళ్లగూడెం టోల్‌గేట్ వద్ద ఠాక్రేతోపాటు పొంగులేటి శ్రీనివాసరెడ్డి భట్టిని కలిశారు. అనంతరం ఠాక్రే మీడియాతో మాట్లాడారు. భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ ద్వారా ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నామని, అధికారంలోకి వచ్చాక వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాంగ్రెస్ భావజాలాన్ని పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో భట్టి విక్రమార్క సఫలీకృతం అయ్యారని ప్రశంసించారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై 2వ తేదీన ఖమ్మంలో భారీ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే సభలో రాహుల్‌గాంధీ సమక్షంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెసలో చేరతారన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. తెలంగాణను దోచుకుని, అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్ కుటుంబాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలకు వందల కార్లలో వెళ్లి కేసీఆర్ చేస్తున్న ప్రచారానికి డబ్బు ఎక్కడిదని ప్రశ్నించారు. బీజేపీకి లాభం చేకూర్చేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానన్న సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో ఇవ్వకుండా ముఖం చాటేశారన్నారు.

# గ్రూపు-1 ప్రిలిమ్స్ కీ విడుదల

**జూలై 1-5 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**వచ్చే నెల 15 తర్వాత ఫలితాలు**

**అక్టోబరు లేదా నవంబరులో మెయిన్స్**

హైదరాబాద్, జూన్ 28: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎసపీఎస్సీ) గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రాథమిక కీ బుధవారం విడుదలైంది. కీతోపాటు.. మాస్టర్ ప్రశ్నపత్రం, అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను అధికారులు టీఎసపీఎస్సీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. అభ్యర్థులు టీఎసపీఎస్సీ ఐడీ, హాల్‌టికెట్ నంబర్, పుట్టినతేదీ వివరాలను అందజేసి, ఓఎంఆర్ షీట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, వాటి ఆధారంగా..వారి ప్రశ్నపత్రం, టీఎసపీఎస్సీ మాస్టర్ ప్రశ్నపత్రం, కీ ద్వారా స్కోర్‌ను గుర్తించవచ్చని అధికారులు పేర్కొన్నారు. జూలై 1 నుంచి 5వ తేదీ వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తామని టీఎసపీఎస్సీ కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. వాటిని నిపుణుల కమిటీ పరిశీలించాక.. మార్పులుచేర్పులతో తుది కీని విడుదల చేస్తామని పేర్కొన్నారు. జూలై 15 తర్వాత గ్రూపు-1 ప్రిలిమినరి ఫలితాలను ప్రకటించే అవకాశముంది. ఈ ఫలితాలు వెల్లడైన మూడు నెలల తర్వాత.. అంటే.. అక్టోబరు లేదా నవంబరులో మెయిన్స్ పరీక్షలను నిర్వహించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. డీఏవో వంటి కొన్ని పరీక్షలకు ఇంకా పరీక్షల షెడ్యూల్‌ను ఖరారు చేయాల్సి ఉన్న నేపథ్యంలో.. తొలుత గ్రూప్-1 మెయిన్స్‌ను ముగించాలని అధికారులు భావిస్తున్నారు. కాగా.. 503 గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం ఈనెల 11న ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో 994 కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు.

# ఔటర్ చుట్టూ రింగ్ రైల్

**ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం.. వ్యయం రూ.26 వేల కోట్లు**


**సర్వేకు రూ.14 కోట్లు కేటాయింపు**

**దేశంలోనే తొలిసారిగా.. రీజినల్**

**రింగ్ రోడ్డుకు సమాంతరంగా**

**భూసేకరణ ఖర్చులో సగం కేంద్రానిదే**

**కరీంనగర్-హసన్‌పర్తి రైల్వే లైన్ సర్వేకు ఆమోదముద్ర: కిషన్‌రెడ్డి**



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 28: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. తెలంగాణ ప్రజలకు కేంద్రం తీపికబురు వినిపించింది. దేశంలోనే తొలిసారిగా.. తెలంగాణలో రీజనల్ రింగ్ రోడ్డుకు సమాంతరంగా ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టును కేంద్రం చేపట్టనున్నట్టు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ ప్రాజెక్టు తుది సర్వేకు రూ.14 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. రూ.26 వేల కోట్లు ఖర్చయ్యే ఈ ప్రాజెక్టు రూట్‌మ్యాపకు సంబంధించిన పనులు 99 పూర్తయ్యాయని.. ఈ ప్రాజెక్టు భూసేకరణకు అయ్యే ఖర్చులో 50 శాతాన్ని కేంద్రమే భరిస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్టులో భాగంగా విజయవాడ, గుంటూరు, వరంగల్ నిజామాబాద్, మెదక్, ముంబై, వికారాబాద్ రైల్వే లైన్లను కలిపే ప్రాంతాల్లో జంక్షన్లను ఏర్పాటు చేస్తారని.. ఆయా మార్గాల్లో వచ్చే ప్రజలు నగరంలోకి వెళ్లకుండా, ఔటర్ వద్ద దిగి తమ గమ్యస్థానాలకు రైలు లేదా రోడ్డు మార్గాల్లో వెళ్లొచ్చని వివరించారు. ఓవైపు రీజనల్ రింగ్ రోడ్డు, మరోవైపు ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టు.. ఈ రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల మూలం గా హైదరాబాద్‌తో పాటు, నగరం చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల్లో స్పష్టమైన సానుకూల మార్పులు రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ నలువైపులా ఉన్న రైల్వే లైన్లను కలుపుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణం ఉంటుందని.. ఇప్పటివరకూ రైల్వే కనెక్టివిటీ లేని ప్రాంతాలకు ఆ సదుపాయం లభిస్తుందని, ఆయా ప్రాంతాల నుంచి హైదరాబాద్ నగరానికి తొందరగా, సులువుగా చేరుకోవచ్చని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు చుట్టుక్కల వచ్చే ప రిశ్రమలు, మాల్స్, వినోద కేంద్రాలు, శాటిలైట్ టౌన్స్ మొదలైన వాటి ద్వారా లక్షలాది కొత్త ఉద్యోగాలు వస్తాయని.. తద్వారా విద్య, వ్యాపారం, ఉపాధి అవకాశాలు పెద్దఎత్తున పెరగటంతో పాటు, వైద్య సౌకర్యాలు కూడా సమయానికి అందుబాటులో ఉంటాయని వివరించారు. అలాగే.. కరీంనగర్ - హసన్‌పర్తి మధ్య 61 కిలోమీటర్ల రైల్వే లైన్ సర్వే కోసం కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు.. భక్తుల సౌ కర్యార్థం యాదాద్రి వరకూ ఎంఎంటీఎస్ రెండో ఫేజ్ పనులను సంపూర్ణంగా కేంద్ర నిధులు రూ.330 కోట్లతో చేపట్టనున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. ముందు గా నిర్ణయించుకున్న ప్రకారం ఈ ప్రాజెక్టుకు అయ్యే వ్యయంలో మూడింట రెండొంతుల ఖర్చును (2/3) రాష్ట్రం భరించాల్సి ఉన్నా.. రాష్ట్రప్రభుత్వం అందుకు ముందుకు రాకపోవడంతో మొత్తం ఖర్చును కేంద్రమే భరించనున్నట్లు చెప్పారు.

# సీఎం కేసీఆర్ దార్శనిక విధానాలతో పదింతలు పెరిగిన ధాన్యం దిగుబడి

## ముఖ్యమంత్రి ఆదేశాలతో సొంతంగా మిల్లుల ఏర్పాటుకు పౌరసరఫరాల శాఖ కసరత్తు
## సచివాలయంలో మంత్రి గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి చర్చలు

హైదరాబాద్, జూన్ 28( వాయిస్ టుడే): తొమ్మిదేళ్లలో తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారిందని, సీఎం కేసీఆర్ దార్శనిక రైతు అనుకూల విధానాలతో సాధించిన పదిరెట్ల ధాన్యం దిగుబడికి అనుగుణంగా సీఎం ఆదేశాలతో మిల్లింగ్ ఇండస్ట్రీని పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్. నేడు బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ఎస్పీఈజడ్ అధికారులు, జపాన్ సటాకె కార్పోరేషన్ ప్రతినిధులతో మంత్రి బేటీ అయ్యారు. 2014 లో 1815 రైస్ మిల్లులు ఉండగా నేటికి వాటి సంఖ్య 2574కి మాత్రమే పెరిగిందని, ఈ నేపథ్యంలో ఏటా మూడు కోట్ల టన్నులకు పైగా ఉత్పత్తవుతున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేయడానికి తెలంగాణలో విస్తృత అవకాశాలున్నాయన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ రెండువేల కోట్లతో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మిల్లులను ఏర్పాటు చేయడానికి ఆదేశించారని, ఈ దిశగా ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వచ్చే లేటెస్ట్ టెక్నాలజీని ఒడిసిపట్టడంలో తెలంగాణ ముందుంటుందని, అదేరీతిన మిల్లింగ్ ఇండస్ట్రీలో సైతం అత్యాదునిక టెక్నాలజీని అందిపుచ్చుకొని రైతులకు ఉపయుక్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు వారి పంటలకు మరింత మద్దతు అందించడమే ప్రథమ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ధాన్యం మిల్లింగ్ తో పాటు ఉప ఉత్పత్తులైన రైస్ బ్రాన్ ఆయిల్, నూక, తదితరాల ప్రాసెసింగ్ సైతం చేస్తామన్నారు. ఇందుకోసం ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీ అందిస్తున్న సటాకే, సైలో తదితర కంపెనీల ప్రతినిదులతో చర్చిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సటాకె కార్పోరేషన్, ఇతర కంపెనీల ప్రతినిదులు తమ కంపెనీల సాంకేతిక పరిజ్ఞానాన్ని మంత్రికి



వివరించారు, గంటకు 20 నుండి 1200 టన్నుల మిల్లింగ్ కెపాసిటీ తమ సొంతమని పేర్కొన్న ప్రతినిదులు, బాయిల్డ్, రా రైస్ దేనికైనా అనుగుణంగా అత్యంత అధునాతన పద్దతుల ద్వారా వ్యర్థం, వ్యయం తగ్గేలా టెక్నాలజీ అందిస్తున్నామన్నారు. అమెరికా, చైనా, థాయిలాండ్, వియాత్నాం తదితర దేశాలతో పాటు ఇండియాలోని తమ కార్యకలాపాలను వివరించారు. తెలంగాణలో మిల్లింగ్ ఇండస్ట్రీకి ఉన్న విస్తృత అవకాశాలతో ప్రభుత్వం దృడ సంకల్పంతో ఉండడంతో సటాకే కార్పోరేషన్ తరుపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేసారు. కంపెనీ ప్రతినిధులతో అన్ని అంశాలు కూలంకషంగా చర్చించిన మంత్రి గంగుల, త్వరలోనే పూర్తి స్థాయి నివేదికను ముఖ్యమంత్రికి సమర్పిస్తామన్నారు. ప్రభుత్వం మిల్లులను ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లలో ప్రత్యేకంగా 100కోట్లకు పైగా పెట్టుబడి పెట్టినవారికి టేలర్ మేడ్ ఇన్సెంటివ్స్ అందిస్తుందన్నారు. ఈ జోన్లలో సాధారణ పెట్టుబడిదారులకు సైతం ఐదుసంవత్సరాల పాటు 2 రూపాయలకే యూనిట్ నాణ్యమైన కరెంట్, 75 శాతం వరకూ వడ్డీ మాఫీ, మార్కెట్ ఫీజుల్లో 100 శాతం రాయితీలను అందిస్తుందన్నారు. వీటితో పాటు ఎస్సీ, ఎస్టీ, స్వయం సహాయక సంఘాలు, సహకార సంఘాలకు ప్రత్యేక రాయితీలను అందిస్తూ ప్రోత్సహిస్తుందని, వీటిని ఆయా వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్ కుమార్, సంస్థ జీఎం రాజారెడ్డి, టిఎస్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ డైరెక్టర్ అఖిల్ కుమార్ గవార్, ప్రతినిధి సుష్మ, జపాన్ సటాకే కార్పోరేషన్ ప్రతినిధులు ఆర్కే బజాజ్, హెచ్. సతిష్ కుమార్, కె.విఠల్, కె.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ పాలనకు చరమగీతం.. తెలంగాణలో బీజేపీకి అధికారం

### మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లిబీ జూన్ 28(వాయిస్ టుడే): బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఇంటింటికి బీజేపి కార్యక్రమం బుధవారం పిఆర్ నగర్ లో స్థానిక నాయకులు కార్యకర్తలతో మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ ప్రతి వీధిలో ఇంటికి తిరుగుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందో అభివృద్ధి పథకాల ద్వారా జరిగే ప్రయోజనాలను గడపగడపకు తిరుగుతూ కరపత్రాలతో బుక్ రూపంలో ప్రతి ఇంటికి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు చేసిందేమీ లేదని కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణని అప్పుల కుప్పగా గా మార్చారని అన్నారు. ఒకవైపు నిరుద్యోగం మరోవైపు చదువుకునే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు కూడా అందించేలేని దుస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వానిదని, పుట్టబోయే బిడ్డ పైన కూడా ఒక రూ.1.50 వేలు అప్పు చేశారనన్నారు. ఇలా చెప్పుకుంటూ పితే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజ్యాంగాన్ని అవమానిస్తూ కల్వకుంట్ల రాజ్యాంగం నడిపిస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబపార్టీకి, సరైన బుద్ధి చెప్పి భాజపా ను గెలిపించాలని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శోభారాజన్, రమేష్ నాయుడు, సునీల్, శేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని నిరసన దీక్ష



పటాన్ చెరు(వాయిస్ టుడే) ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు టీ.నందీశ్వర గౌడ్.. ఈనెల 22వ తారీఖు నాడు పటాన్చెరు నియోజకవర్గంలోని కొల్లూరులో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన 16 వేల డబుల్ బెడ్ రూమ్ లను స్థానికులకే 75% కేటాయించాలని అర్హులైన పేదలకు పారదర్శకంగా పంపిణీ చేయాలని బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన దీక్ష( ధర్నా) లో డిమాండ్ చేశారు, లేనియెడల పటాన్చెరు నియోజకవర్గ ప్రజల తరపున భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు, నిరసన దీక్ష అనంతరం కాలినడకన స్థానిక పటాన్చెరు తహసిల్దారు కార్యాలయం చేరుకొని కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు, కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, పటాన్చెరు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు మోహన్ గౌడ్ , వివిధ మండలాల మరియు మున్సిపాలిటీల, డివిజన్ ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు..

## జగిత్యాలలో బీసీలపై ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఇద్దరు కపట ప్రేమ చూపిస్తున్నారు: బోగ శ్రావణి

జగిత్యాల జిల్లా ప్రతినిధి (జూన్ 28,23)వాయిస్ టుడే:జగిత్యాలలో మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ భోగ శ్రావణి ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ బోగ శ్రావణి మాట్లాడుతూ మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బీసీ ల పై కపట ప్రేమ చూపించి ముసలి కన్నీరు కార్చారని అదేవిధంగా ఎమ్మెల్యే బీసీల గురించి మాట్లాడడం సిగ్గు చేటు, బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కారని దానికి నిదర్శనం బీసీ రిజర్వేషన్ ప్రకారం కేటాయించిన రూరల్ ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ పదవిలోనూ ఓసీలకు కట్టబెట్టి ఈరోజు బీసీలను అనగదొక్కి పరిపాలన కొనసాగిస్తూ నియంతల వ్యవహరిస్తున్నాడని,అదేవిధంగా ముదిరాజ్ గంగపుత్రుల అభివృద్ధి గురించి మాట్లాడం సిగ్గుచేటని మీ పార్టీ యొక్క ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి ముదిరాజులను అవమానపరిచినప్పుడు మీరు కనీసం ఖండించలేదని మీకు ముదిరాజుల గురించి గంగపుత్రుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు,ఈరోజు కేంద్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన కింద మత్స్యశాఖ కార్మికులు ఆర్థికంగా నిలదొక్కుకోడానికి ఫిష్ పాండ్స్, టు వీలర్, ఫోర్ వీలర్లను సబ్సిడీ పై నిధులు కేటాయిస్తే వాటిని పేరు మార్చి మీరు పబ్బం గడుపుతున్నారని,

తెలంగాణ రాష్ట్రం వచ్చాక గౌడ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని ఆర్థికంగా బలపడలి అని



భావిస్తే ఈరోజు కేవలం మధ్యమాదారిత ప్రభుత్వ నడుపుతూ అడ్డగోలు వైన్స్ బర్లకు పర్మిషన్లు ఇచ్చి వాడవాడనా బెల్ట్ షాపులు పెట్టి గౌడ్ అన్నలను ఆర్థికంగా దెబ్బతిస్తుంటే ప్రభుత్వం కనీసం నియంత్ర చర్యలు చేపటడంలేదు,

ఈరోజు గౌడన్నలకు నీరా కేఫ్ ఒక ఆబుతాకల్పన

రాష్ట్రంలో ఎన్ని నీరా కెఫ్లు ఏర్పాటు చేశారు? ఎంత మంది గౌడన్నలు మీ నీరా కేఫ్ లో అమ్ముతూ లబ్ది పొందారు..ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి, ఈరోజు ఏబీవీపీ విద్యారణ్య సమస్యల పైన బందుకు పిలుపునిస్తే దాన్ని విమర్శించడం నిజంగా సిగ్గు చేటు తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీస్ లీజ్ వసూలు చేస్తుంటే నియంత్రించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది.ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువైనయని ఈరోజు ఎన్ని గురుకులాలు సొంత భవనాలు కలిగి ఉన్నాయని పాఠశాలలో కనీసం మరుగుదొడ్లు నీటి వసతి లేదు అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందు పేరిట 136 బిసి కులాలు ఉంటే కేవలం 14కులలనే చేర్చి 15 రోజుల్లోనే దరఖాస్తు చేసుకోవాలని అనేక కండిషన్లు పెట్టి లబ్ధి పొందకుండా బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందనిఅన్నారు.

పెద్ద సార్ ఇచ్చినటువంటి దేశం ఆశ్చర్యపోయే వార్త రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామీ ఏమైందని అన్నారు.దీని ద్వారా అతని వైఖరి ప్రజలు అర్థం చేసుకోవాలి.తెలంగాణ ప్రజలు మీ యొక్క అవినీతి కుటుంబ నియంత పాలన పై విసిగి ఉన్నారని, రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధం తో మిమ్మల్ని పాతాళంలో బొందపెట్టి మిమ్మల్ని ఇంటికి సాగనంపుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ బీర్పూర్ మండల్ ఇన్చార్జ్ పడాల తిరుపతి, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల.వరుణ్ కుమార్, జగిత్యాల్ రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు మడిశెట్టి మల్లేశం, బీజేవైఎం సారంగాపూర్ మండల అధ్యక్షులు దిటి వెంకటేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు నక్క జీవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజాం మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## షాదీ ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కులు అందించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ 28 జూన్ (వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పండుగ వాతావరణం మధ్య ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన 6 మంది లబ్ధిదారులకు రూపాయలు 6,00696 విలువగల షాదిముబారక్ మరియు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశం లోనే ఎక్కడా లేని విదంగా మహిళల కోసం కల్యాణ లక్ష్మీ,కే.సీ.ఆర్ కిట్,షాదీ ముబారక్ వంటి పథకాలను తీసుకువచ్చి మహిళల స్వావలంబన కోసం,వారి సాధికారత కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అసలైన మహిళా బంధు గా నిలిచారని లి అన్నారు.. ఏ ఒక్క ఆడపిల్లల తండ్రి అప్పు లేకుండా పెళ్లిళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆడబిడ్డల ముఖాల్లో తెలంగాణ ప్రభుత్వం చిరునవ్వు తెచ్చిందని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా ఇంటికి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ కానుకలను ప్రభుత్వం అందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ షరీఫ్, డివిజన్ అధ్యక్షులు సంజీవ, అజీమ్ అజీమ్, రసూల్, శ్రవణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## బక్రీద్ ప్రార్ధన స్థానాల పనులు పరిశీలించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ జోన్ 28 (వాయిస్ టుడే) : జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భరత్ రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్ గ్రౌండ్ లో బక్రీద్ పండుగ సందర్బంగా 9 లక్షల 60 వేల రూపాయలతో 10,000 మంది ఒకసారి నమాజ్ చేసుకునే విధంగా ఈద్గా ఏర్పాట్లను మునిసిపాల్ అధికారులు మరియు ముస్లిం పెద్దలతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ ఈ రాజకుమార్, స్తానిక కార్పొరేటర్లు రాజకుమార్ పటేల్, సి ఎన్ రెడ్డి, దేదీప్య రావు, డివిజన్ అధ్యక్షులు సంజీవ, అప్పు ఖాన్, సంతోష్, కృష్ణ మోహన్, నాయకులు విజయకుమార్, తన్ను ఖాన్, నజీర్, బషీర్, జఫ్ఫార్, సిరాజ్, నర్సింగ్ దాస్, షరీఫ్, గని, జబ్బార్, చోటు, రవిశంకర్, ఫయాజ్, గాఫ్ఫార్, ముబీన్ , రవిశంకర్, జగన్, విలియం పాల్గొన్నారు.

## నేడు వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి హరీష్ రావు

### నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా



కూకట్పల్లి, జూన్ 28(వాయిస్ టుడే): కూకట్పల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ శంబిపూర్ రాజు విచ్చేస్తున్న నేపద్యంలో ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కూకట్ పల్లి బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్ల కాలం నుంచి కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ పనులు ఇప్పుడు నెరవేరాయన్నారు. కేపిహెచ్బి లోని అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన రైతు బజార్ నేడు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడు తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఇటీవ లే మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చేత శంకు స్థాపన చేసిన వంద పడకల ఆసుపత్రి కూడా త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు.



## బాలానగర్ గురుద్వారా సాహెబ్ అభివృద్ధికై కార్పొరేటర్‌కు వినతి

బాలానగర్, జూన్ 28(వాయిస్ టుడే): కూకట్పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని గురుద్వారా సాహిబ్ కమిటీ సభ్యులు బుధవారం స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గురుద్వారా అభివృద్ధి విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా సిక్కుల సమాజ పెద్ద అమర్ సింగ్ కార్పొరేటర్ కు వివరిస్తూ యాత్రికుల నివాసం కొరకు మరియు వంట చేయుటకు లంగర్ హాల్ ను నిర్మించాలని వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు వెంటనే సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సబ్బండ వర్ణాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నయని, కులాలకు గతంలో ఎవ్వరూ నిధులు ఇవ్వలేదని ఇప్పుడు మాత్రం కేసీఆర్ అన్ని కులాల వారికి నిధులిస్తున్నారని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జస్ప సింగ్, మంగళ్ సింగ్, చంద్ సింగ్, జీత్ సింగ్ తో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేందర్ గౌడ్, ఎలిజాల యాదగిరి, సింగజోగి రామేశ్వర్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 29 జూన్ 2023



## రేవంత్ రెడ్డి మనవడిని ఆశీర్వదించిన కొండా సురేఖ-మురళీధర్ రావు

వరంగల్ (వాయిస్ టుడే): హైదరాబాదులో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మనవడి 21st (పురుడు) కార్యక్రమంలో పాల్గొని రేవంత్ రెడ్డి మనవడిని నిండు మనసుతో ఆశీర్వదించిన లికొండా సురేఖ-మురళీధర్ రావు.



## మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలు

హనుమకొండ (వాయిస్ టుడే): బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు,మాజీ ప్రధానమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పివి నరసింహా రావు దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప ఆర్థిక వేత్తగా పేరు తెచ్చుకొని దేశానికి తన సేవలను అందించారు అని కొనియాడారు.దేశం తో పాటు కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన ఆ మహానుభావుడికి తన చివరి రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవమానాలకు గురి చేశారు అని అన్నారు.కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్య మంత్రి కేసిఆర్ పివి నరసింహ రావు పట్ల ఉన్న అభిమానంతో వారి జయంతి,వర్ధంతి ఉత్సావాలను అధికారికంగా నిర్వహిస్తు వారి కుటుంబ సభ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించి గౌరవించరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ , పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ సురభి వానిదేవి , విప్ ప్రభాకర్ , ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య ,ఎల్ రమణ , అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## 41వ డివిజన్ సందర్శించిన బిఎస్‌పి తూర్పు మహిళా కన్వీనర్

వరంగల్ (వాయిస్ టుడే): బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ తూర్పు మహిళా కన్వీనర్ సోమ లక్ష్మి వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలో 41 డివిజన్ ఉర్సు గుట్టలో ప్రాంతం లో బుధవారం నాడు పర్యటించారు . డివిజన్ లో స్థానిక మహిళ లను యువకులను కలసి వారితో ముచ్చటించారు. బి ఎస్ పార్టీ పార్టీ సిద్ధాంతాలను ముఖ్యం గా పార్టీ బహుజనుల పై అనుసరిస్తున్న విధి విధానాలను వారికి వివరించారు. స్థానిక యువ నాయకులు కలకోట్ల భాస్కర్ కు బహుజన్ సమాజ్ పార్టీ గురించి వివరించామని ఆమె తెలిపారు, కలకొట్ల భాస్కర్ మాట్లాడుతూ బి ఎస్ పి పార్టీ లోకి ప్రవీణ్ కుమార్ రాక ముందే తను బి ఎస్ పి అభిమాని నీ అని పార్టీ కీ తను పూర్తి మద్దతుగా ఉంటానని ఈ సందర్బంగా తెలిపారు.వరంగల్ జిల్లాలో బీ. ఎస్. పి. పార్టీ అధికారం లోకి తీసుకరావాలనే సదుద్దేశ్యంతో క్షేత్ర స్థాయి లో పరిచయ కార్యక్రమానికి శ్రమిస్తున్నామని ఈ సందర్బంగా ఆమె తెలిపారు. కార్యక్రమం లో వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్, వరంగల్ తూర్పు నాయకులు వనం మహేందర్, ఎం. డి. రఫీ, తూర్పు నాయకులు, తదితరులు పాల్గొన్నారని వరంగల్ తూర్పుమహిళా కన్వినర్ సోమ లక్ష్మి తెలిపారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు: ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని (వాయిస్‌టుడే): రామగుండం నియోజకవర్గ ప్రజలందరికి అందుబాటులో ఉండేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గోదావరిఖని పోచమ్మ మైదానంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేయబోతున్నామని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ ప్రజలు భూమి, పెళ్ళి, సంస్థ తదితర రిజిస్ట్రేషన్ల కోసం పెద్దపల్లికి వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని, ఎంతో వ్యయ ప్రయాసలతో అవస్థలు పడేవారన్నారు. అది గమనించిన తాను రామగుండం నియోజకవర్గ ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యాలు అందుబాటులో తేవాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. బుధవారం రాష్ట్ర ల్యాండ్, రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ను కలిసి రామగుండం మున్సిపల్ ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు అనుమతులు కోరామని అందుకు మిట్టల్ ఆదేశాలు జారీ చేసారన్నారు. ఆ ఆదేశాలు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందుతాయని, త్వరలోనే మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో సబ్ రిజిస్ట్రార్ సేవలు ఉంటాయి... పాల్గొన్నవారు డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు నాయకులు బోడ్డు రవీందర్ తోడేటి శంకర్ గౌడ్ మెతుకు దేవరాజ్ ఉన్నారు.

# బీరన్న బోనాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నరేందర్



వరంగల్ (వాయిస్ టుడే): ఊర్సు కరీమాబాద్ లో ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి సందర్భంగా జరిగే బీరన్న బోనాల పండుగ కు కావలిసిన సదుపాయలు, ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం తొలి ఏకాదశి రోజున బీరన్న బోనాల పండుగ ను జరుపుకుంటారు బీరన్న దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, పల్లం పద్మరవి, బీరన్న కమిటీ అధ్యక్షుడు కోరే కృష్ణ, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, పూజారి విజయ్, దేవస్థాన కమిటీ మెంబెర్స్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ పార్క్ ఏర్పాటు కోసం అమెరికాకు ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని (వాయిస్ టుడే): రామగుండం నియోజకవర్గ నిరుద్యోగ యువతకు శాశ్వత ఉద్యోగ, ఉపాధి కల్పనలో భాగంగా ఐటీ పార్క్ ఏర్పాటు కోసం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దూకుడు పెంచారు. అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అవడానికి ఈనెల 29న అమెరికా వెళ్ళనున్నారు. ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు కేటీఆర్ రామగుండం పర్యటన సందర్భంలో ఏర్పాటు చేసిన 'రామగుండం నియోజకవర్గ నవ నిర్మాణ సభ'లో కేటీఆర్ మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తే ఆగస్టులో ఐటీ పార్కును ప్రారంభించుకుందామని మాట ఇచ్చిన నేపథ్యంలో, రామగుండం నియోజకవర్గంలో ఆగస్టులో ఐటీ పార్కును ప్రారంభించాల్సిందేనని ఎమ్మెల్యే చందర్ గట్టి పట్టుదలతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన అమెరికా పర్యటన ప్రత్యేకతను సంతరించుకుంది. ఈనెల 29న అమెరికా పయనమవుతున్న ఎమ్మెల్యే చందర్ జులై 1న అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ లో రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలానికి చెందిన సాఫ్ట్ వేర్ రంగ నిపుణులు వ్యాల హరీష్ రెడ్డి నేతృత్వంలో, 3న ప్రసాద్ తోటకూర ఆధ్వర్యంలో అక్కడి సాఫ్ట్ వేర్ నిపుణులు, సంస్థల వ్యవస్థాపకులు, పారిశ్రామిక వేత్తలతో సమావేశమై రామగుండంలో ఐటీ పార్క్ ఏర్పాటుకై ఆహ్వానించనున్నారు. అలాగే ఉత్తర అమెరికా తెలుగు సమితి (నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్-నాటా) వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు డల్లాస్ కన్వెన్షన్ సెంటర్ లో ఈనెల 30 నుండి జూలై 2 వరకు జరిగే తెలుగు అసోసియేషన్ సభలలో అతిథిగా పాల్గొంటారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ రాజకీయ, సినీ, క్రీడా, ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొననున్న ఈ సభకు ఎమ్మెల్యే చందర్ కి ఆహ్వానం అందడం అరుదైన అవకాశం. ఏది ఏమైనా ఎలక్షన్ కోడ్ వచ్చేలోగా రామగుండం నియోజకవర్గంలో ఐటీ పార్క్ ఏర్పాటు సుగమం కావడం కోసం అమెరికా వెళుతున్న ఎమ్మెల్యే చందర్ తాను ఇచ్చిన మాట నిలుపుకోవడం కోసం ఉన్న చిత్తశుద్ధి ప్రయత్నం చేస్తున్నారు

## క్రిస్టల్ మెటాలర్జికల్ సర్వీసెస్ & సోల్యూషన్ వర్క్ షాప్!



న్యూస్ గోదావరిఖని (వాయిస్ టుడే): సింగరేణిలో జీఎం కార్యలయం లో క్రిస్టల్ మెటాలర్జికల్ సర్వీసెస్ & సోల్యూషన్, హైదరాబాదు వారిచే అవగాహనకార్యక్రమం నిర్వహించారు సింగరేణిలోఉన్న అన్నీ సి.ఎస్.పిలకు NDT (నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్)(అనగా ఏదైనా మెటల్ ను డ్యామేజ్ చేయకుండ పరీక్ష చేయు పద్దతి) నాణ్యత ప్రమాణాల పరీక్షచేయాటానికి రావటం జరిగింది. ఇందులో భాగంగా రెండు రోజుల నుండిసిఎస్పీ నందు వారి వర్క్ షాపు నిర్వహించటం జరిగింది. బంకర్ల నాణ్యతా పరీక్ష, బెల్ట్ జాయింట్లు, బంకర్ల జాయింట్ లలో ఎక్కడన్న పగుళ్లుఉన్నాయో తెలుసుకొనుటకు సింగరేణి నియమించ బడిన వారి బృందం పరీక్షించటం కోసం రావటం జరిగింది.దీని ద్వారా సిఎస్పి లలో నిర్మించిన బంకర్ల యొక్క నాణ్యత ప్రమాణాలు, దాని యొక్క జీవితకాలం కచ్చిత మైన ప్రమాణాలతో తెలుసుకోవటం జరుగుతుందనిఅన్నారు.జీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ పరిజ్ఞనం ద్వారా రాబోవు ప్రమాధాలను ముందస్తుగా గమనించి ప్రమాదాలనుఅరికట్ట వచ్చు అన్నారు. జీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీ 1 ఏరియాజియం చింతల శ్రీనివాస్ ఏరియా సేఫ్టీ అధికారి బండి సత్యనారాయణ, పోనోగోటి శ్రీనివాస్, అధికారులు మధన్ మోహన్, ఆంజనేయులు, చంద్ర శేఖర్, ఎన్.వి. రావు, మేనేజర్లురమేశ్ బాబు, తిరుపతి, రామ స్వామి, దాసరి శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల సమస్యలపై కలెక్టరుకు వినతి జేఏసి నాయకులు

గోదావరిఖని (వాయిస్ టుడే): ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ సాచివేత వైఖరిని నిరసిస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పెన్షనర్లకు నగదురహిత వైద్యం అందించాలని, ప్రతి జిల్లాలో రెండు వెల్ నెస్ కేంద్రాలు ఏర్పాటు చేసి డాక్టర్లు, మందులు, పరీక్షల సదుపాయం కల్పించాలని, బకాయి ఉన్న రెండు కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని, కొత్త పే కమిషన్ నియమించి వెంటనే ఐఆర్ ప్రకటించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, హైద్రాబాద్ లో పెన్షనర్స్ భవనం నిర్మించాలని, తెలంగాణ ఉద్యకారుల ప్రత్యేక ఇంక్రిమెంట్ పెన్షనర్లకు కూడా ఇవ్వాలనే డిమాండ్లతో అడిషనల్ జిల్లా కలెక్టర్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వీరగోని పెంటయ్య, బి.డేనియల్, నర్సింగం, సాలమన్, అనంత రావ్ తదితరులున్నారు.

## క్విజ్ పోటీల్లో కొక్కిరేణి హై స్కూల్ ప్రథమ స్థానం

మునగాల జూన్ 28(వాయిస్ టుడే): ఆర్బిఐ ఆల్ ఇండియా ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్ పోటీలు మునగాల ఎస్బిఐ శాఖ ఆధ్వర్యంలో బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కాగా ఈ పోటీల్లో మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాసా నిఖిల్, రెడె బోయిన పవన్ లు ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మావతి ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్

### ప్రజలందరూ కలిసి మెలిసి ఉత్సవాలు జరుపుకోవాలి: ఎస్పీ



సూర్యాపేట, జూన్ 28 (వాయిస్ టుడే) న్యూస్:ప్రజలంతా కలిసిమెలిసి బక్రీద్ పండుగను జరుపుకోవాలని పండుగ పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు ముస్లిం సోదరులకు జిల్లా పోలీసు శాఖ తరపున ఎస్పీ రాజేంద్రప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.పండుగలు మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. బక్రీద్ పండగ వేల పోలీసు బందోబస్తు కు సంబంధించి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు డీఎస్పీలు, సిఐ లతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పర్యవేక్షణ, నిఘా ఉంచాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. ప్రజలందరూ కూడా సమరస్యంగా కలిసిమెలిసి ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్పీ సందర్భంగా కోరారు.ఇతరుల మనోభావాలు, భావోద్వేగాలను కించపరిచే విధంగా ఆకతాయి పనులకు పాల్పడి టే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బంది అందరూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు, సిఐలు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం

గత కొంతకాలంగా జిల్లా పోలీస్ శాఖ మెరుగైన పనితీరును ఘనపరుస్తూ వివిధ విభాగాల నందు రాష్ట్రంలో ప్రమాణ స్థానంలో నిలుస్తూ వస్తుంది దీనికి సంబంధించి మంగళవారం డిజిపి అంజనీ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ శాఖని ప్రశంసిస్తూ ప్రశంసా పత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా ముందుకు నడుపుతూ రాష్ట్రంలో పోలీస్ శాఖకు మంచి పేరు ప్రతిష్టలు వచ్చేలా చర్యలు తీసుకొని నిధులు నిర్వర్తించేలా ప్రణాళిక ప్రకారం ముందుకు తీసుకెళ్తూ జిల్లాకు గౌరవం దగ్గర చేసిన జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ పోలీసు సంక్షేమ సంఘం వారు ఎస్పీ నీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపినారు. సందర్భంగా పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమం కోసం పాటుపడుతు, జిల్లా ఎస్పీ తనదైన శైలిలో జిల్లా పోలీస్ శాఖను నడిపిస్తూ రాష్ట్రంలో జిల్లా కు మంచి పేరుప్రతిష్టలను వచ్చేలా ప్రణాళికతో పని చేస్తున్నారని అన్నారు.

# పీవీ నరసింహారావుగారి పేరు మీద మంథనిని జిల్లా చేయకపోవడం కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల నిర్లక్ష్యనికి నిలువుటద్దం

## బీజేపీ నాయకుల ఆరోపణ...

పెద్దపెల్లి (వాయిస్ టుడే): మంథని నియోజకవర్గం నుంచి 1957 నుండి 1978 వరకు మంథని నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ ముద్దుబిడ్డ మంథని నియోజకవర్గము నుండి 1971 నుండి 73 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించి. అనంతరం మన భారతదేశానికి సేవలందించిన మొట్టమొదటి తెలుగు జాతి ముద్దుబిడ్డ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 102 వ జయంతి సందర్భంగా ఈరోజు మంథని పట్టణంలోని పీవీ విగ్రహానికి బీజేపీ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బూడిద తిరుపతి మాట్లాడుతూ....మంథని నియోజకవర్గ రాజకీయ నాయకుల నిర్లక్ష్యంతో ఆయన పేరుతో మంథని జిల్లా ఏర్పాటు చేయడంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు



నాయకులు విఫలమయ్యారని ఆయన ఆశయాలను కొనసాగించడంలో మన మంథని ప్రాంత బిడ్డగా ఆయనకిచ్చిన గౌరవం ఇదేనా ? అని కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులను సూటిగా ప్రశ్నించారు అదేవిధంగా పీవీ నరసింహారావు గారు మన నియోజకవర్గం నుండి న్యాయ సమాచార శాఖ దేవాదాయశాఖ వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా కొనసాగి ముఖ్యమంత్రిగా ఉండి అనేక భూ సంస్కరణలు అమలుపరిచాడు మన దేశంలో పివి గారు ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి భారత ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన అభివృద్ధి చెందే విధంగా వ్యవస్థలను తయారుచేసిన పివి ని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా దేశం ఆయన సేవలను కొనియాడిందని అన్నారు ఆయన ఆశయ సాధనలను కొనసాగించాలని భారతదేశంలో పివి ఆశయ సాధనలను అమలుపరిచేది కేవలం భారతీయ జనతా పార్టీ అని రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా రానున్నది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సబ్బాని సంతోష్, ముత్తారం మండల ఇంచార్జ్ పోతరవేని క్రాంతికుమార్, సీనియర్ నాయకులు ఎడ్ల సదాశివ్, రాపర్తి సంతోష్, ఎస్ సీ మోర్చా జిల్లా కార్యదర్శి కాసిపేట మల్లేష్ , ఎస్ సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కాసర్ల సూర్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ -4 పరీక్ష సజావుగా నిర్వహించాలి

**జులై -1 న నిర్వహించు గ్రూప్ -4 పరీక్షా ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన**

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల, జూన్ 28 (వాయిస్ టుడే): బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ లతో కలిసి జిల్లాలో జులై -1 న నిర్వహించు గ్రూప్ -4 పరీక్ష సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జులై -1 న టి.ఎస్.పి.ఎస్.సి. ద్వారా నిర్వహించే గ్రూప్-4 పరీక్షకు జిల్లాలో టి.ఎస్.పి.ఎస్.సి నియమ, నిబంధనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి అభ్యర్థులు సజావుగా పరీక్షలు వ్రాసే విధంగా చూడాలని, ఇందుకు గాను అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.జులై -1 న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ పరీక్ష ఉంటుందని, జిల్లాలో మొత్తం 14 వేల 11 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, ఇందుకు గాను 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.టి.ఎస్.పి.ఎస్.సి. గైడ్ లైన్స్ ను ప్రతి ఒక్కరూ చదివి, నిబంధనలు పాటించాలని, లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు పరీక్షా కేంద్రాలను ముందస్తుగా సందర్శించి త్రాగునీటి, విద్యుత్, సీటింగ్, సి.సి. కెమెరాల ఏర్పాటును, ఇతర మౌళిక వసతులను సరి చూసుకోవాలని సూచించారు. పరీక్ష రోజు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని తహసిల్దార్ లకు సూచించారు. పరీక్ష కేంద్రంలో టీ .ఎస్. పి. ఎస్. సి గైడ్ లైన్స్ పూర్తిగా అమలు చేయాల్సిన బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ లు దే నని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతీ పరీక్షా కేంద్రంలో ఒక ఆశ, ఒక ఏ.ఎన్.ఎం. లను ఉంచాలని, పోలీస్ బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు వెళ్ళే ముందు క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని, ఆభరణాలు ధరించి రావద్దని, పరీక్ష రోజు చెప్పులు ధరించాలని తెలిపారు.గ్రూప్స్ పరీక్ష నిర్వహణ అత్యంత పటిష్టంగా జరగాలని, చిన్న తప్పుకు కూడా ఆస్కారం ఉండవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో హాజరయ్యే ప్రతి విద్యార్థి ప్రశాంతంగా నిబంధనల ప్రకారం పరీక్ష రాసేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఐడెంటిటీ కార్డు ఉండాలని కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద సెల్ ఫోన్ వంటి పరికరాలు భద్రపరుచుకునేందుకు ఏర్పాట్లు చేయాలని, అభ్యర్థులను చెక్ చేసేందుకు పురుషులకు, మహిళలకు ప్రత్యేకంగా సిబ్బంది ఉండాలని కలెక్టర్ తెలిపారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్స్ బుక్స్ పంపిణీ

హుజూర్‌నగర్ జూన్ 28 (వాయిస్ టుడే):హుజూర్‌నగర్ పట్టణంలోని సీతారామపురంలో యుపిఎస్ నెంబర్ 2 స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం తో పాటు పెన్నులు పెన్సిల్స్ చెక్ మరలు రబ్బర్లు పలకలు నోట్ బుక్స్ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగినది వాసవి క్లబ్ లెజెండ్ వారిచే 500 లీటర్ల మంచినీళ్ల ట్యాంక్ ని ఇవ్వడం జరిగింది సూర్యాపేట జిల్లా వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి జిల్లా నుంచి ఈ ట్యాంక్ ఈరోజు పంపిణీ చేయడం జరిగింది. దాత కన్నెగొండ్ల.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాసం సుభాషిని సోమిశెట్టి స్రవంతి ఓరుగంటి లక్ష్మీ మానస తమన సుజాత ప్రవీణ్ మా శెట్టి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండుగ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




కోదాడ ,జూన్ 28(వాయిస్ టుడే): దైవ భక్తికి,త్యాగానికి,సేవ నిరతికి బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు.గురువారం నాడు జరుపుకునే బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం,సేవ అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ,అందరి మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ పాలన చేస్తున్నారని అన్నారు. గంగ జమున తహజీబ్ తో అందరూ కలిసిమెలిసి ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని అన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు.అల్లా దయ అందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని,బక్రీద్ ను ఘనంగా కుటుంభ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ జయంతి



మక్తల్ జూన్ 28 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మండలం మక్తల్ బహుముఖ ప్రజ్ఞాశాలి, భాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, గొప్ప సంస్కరణ యోధులని కొనియాడాడు వాకిటి శ్రీహరి డిసిసి అధ్యక్షులు నారాయణపేట జిల్లా, పీవీ నరసింహారావు గారి నేడు వారి జయంతి పురస్కరించుకొని మక్తల్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించడం జరిగింది, వారిని స్మరించుకుంటూ పీవీ నరసింహారావు జీవితం అందరికీ ఆదర్శమన్నారు, పివి సేవలు చిరస్మరణీయమన్నారు, విద్యాశాఖ మంత్రిగా అవకాశం వచ్చినప్పుడు నవోదయ పాఠశాలలు, గురుకుల విద్యాసంస్థలు తీసుకొచ్చిన ఘనత పివి గారిది , అంతేకాకుండా భూసంస్కరణలు అమలుపరిచిన మహా నాయకుడు , ప్రధానమంత్రిగా తన పాలనలో తనదైన ముద్ర వేస్తూ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత పివి గారికి దక్కింది, వారి జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించిన నాయకులు బి .నరసింహులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గొల్లపల్లి నారాయణ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, సాయి ఫైనాన్స్ శీను ,మందుల నరేందర్ పార్టీ సీనియర్ నాయకులు, ఏ .రవికుమార్ పట్టణ అధ్యక్షులు, పెద్దింటి మల్లేష్ ఎస్సీ సెల్ నియోజకవర్గం నాయకులు, మహ్మద్ ఫయాజ్ మైనార్టీ మండలం అధ్యక్షుడు, ఆనంద్ గౌడ్ నేరేడుగం, బాల గౌడ్ పుల్ మామిడి, ఆశన్న, మధు, కండక్టర్ మల్లప్ప, ఓబులేష్ ,కావలి రాజేందర్, కిష్టప్ప ,శేఖర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి

కరీంనగర్, జూన్ 28( వాయిస్ టుడే): దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి 102 జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అపర చాణక్యుడు,ఆర్థిక సంస్కరణల కర్త పివి నరసింహారావు భారతదేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో తన సంస్కరణలతో దేశాన్ని గాడిలో పెట్టిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని అన్నారు. ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలు నేటికీ దేశంలో అమలవుతున్నాయని, కానీ కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి దేశం దివాలా తీసిందని, గతంలో పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను ఆర్భాటంగా నిర్వహించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈరోజు ఆయన ఊసే ఎత్తడం లేదు, ఈరోజు ఆయన జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం. పీవీ నరసింహారావు ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సి సెల్ కన్వీనర్ వెన్న రాజ మల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్,ఎస్ టి సెల్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్ నాయక్, నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి బొబ్బిలి విక్టర్, సిరాజు హుస్సేన్ , వంగల విద్యాసాగర్, ఇన్నారెడ్డి, నూనె గోపాల్ రెడ్డి , నాగుల సతీష్, పోరండ్ల రమేష్, పరదాల లింగమూర్తి, కుంభాల రాజకుమార్,నాగుల శివ పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాలకు మేయర్ ఆహ్వానం



కరీంనగర్, జూన్ 28( వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణం భగత్ నగర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల 2 వ తేదీన నిర్వహించనున్న పెద్దమ్మ తల్లి బోనాలకు పట్టణ మేయర్ సునీల్ రావును ముదిరాజ్ సంఘం పెద్దలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొలగాని నర్సయ్య మాట్లాడుతూ గత 52 సంవత్సరాలుగా ముదురజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి బోనాలను డప్పు చప్పుళ్లతో ఘనంగా జరుపుతున్నామని, ఈ కార్యక్రమానికి డప్పు చప్పుళ్లతో మహిళలు బోనాలతో ఊరేగింపుగా భక్తులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పిట్టల లింగయ్య, ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన రాష్ట్ర ఉప అధ్యక్షులు పెద్ద విజయ్ కుమార్



మక్తల్ జూన్ 28 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం ఈరోజు జక్లేర్ గ్రామంలో నా మిత్రుడు పి రవి అనారోగ్యంతో ఆకస్మిక మరణం చెందడంతో తెలిసిన వెంటనే జక్లేర్ గ్రామానికి వెళ్లి పరమశించడం జరిగింది ఎన్నో మంచి పనులు చేసిన ఎవరికి ఆపద వచ్చినా వెంటనే స్పందించి మా సంఘానికి తెలియజేసి ఎందరికో మంచి పనులు చేసిన మా రవికి ఆత్మ శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ అలాగే ఆయన అంతిమ ఖర్చులకు సహాయం చేసినాము రవిని పరామర్శించడంలో పాల్గొన్నది పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడెం ఆశన్న పేపర్ విలేకరి గణేష్ ముదిరాజు శ్యాం ముదిరాజు లక్ష్మీనారాయణ ముదిరాజ్ మక్తల్ యాదగిరి రిపోర్టర్ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## అలుచింతల మాలల అలంకరణలో శ్రీదుర్గాభవానీ అమ్మవారు



కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని అలుచింతల మాలలతో అలంకరించారు. ఆలయ పూజారులు అమ్మవారికి విశేష హారతులిచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.



## ముత్తవరపు రాములమ్మ మృతి బాధాకరం

### రాములమ్మ దశదిన ఖర్మలో పాల్గొని నివాళులర్పించిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి, బొల్లం కళ్యాణ్ యాదవ్

కోదాడ, జూన్ 28(వాయిస్ టుడే న్యూస్) మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ముత్తవరపు రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ రోజు వారి దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి,యువజన నాయకులు బొల్లం కళ్యాణ్ యాదవ్.ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడుతూ ముత్తవరపు రాములమ్మ లేని లోటు తీర్చలేనిదని కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడం విచారకరమని రాములమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు,కర్లపూడి వీరబాబు, జిల్లా కృష్ణ వేణు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి శ్రీనివాసరావు,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిల్లా బోసుబాబు,ఓర్సు గోపి,వత్సవాయి పుల్లయ్య,జిల్లేపల్లి మాధవరావు,రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెం వైద్యశాలకు 108 మంజూర్ చేస్తాం: మంత్రి హరీష్ రావు

### ఎన్ఆర్ఐ జలగం సుదీర్ ట్విట్టర్ పోస్ట్‌కు స్పందించిన మంత్రి



కోదాడ/నడిగూడెం, జూన్ 28 (వాయిస్ టుడే): సూర్యాపేట జిల్లానడిగూడెం మండల కేంద్రం లోని సామాజిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం లేకపోవడం ఆ ఆరోగ్య కేంద్రానికి 108 వాహన సదుపాయం లేకపోవటం తో మండలం లోని మారుమూల గ్రామాల ప్రజలకు ఏదైనా ఆపద సమయాల్లో 108 రావాలంటే కోదాడ లేదా మునగాల నుండి వాహనం రావటం ఆలస్యం కావటం తో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని దయచేసి నడిగూడెం కు ఒక 108 వాహనం మంజూరు చేయగలరని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ని ఎన్ఆర్ ఐ జలగం సుదీర్ ట్విట్టర్, వాట్సాప్ లో విజ్ఞప్తి చేయగా మంత్రి సానుకూలంగా స్పందించారని జలగం సుదీర్ తెలిపారు.



## అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు

కోదాడ, జూన్ 28 (వాయిస్ టుడే ): అర్హులైన గీత కార్మికులందరికీ లైసెన్సులు ఇచ్చేందుకు కృషి చేస్తానని కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కే ఎల్ ఎన్ ప్రసాద్ అన్నారు.బుధవారం కోదాడ మండలం దొరకుంట గ్రామంలో గీత కార్మికులకు కొత్త లైసెన్సులు మంజూరు చేయించి అందజేసిన సందర్భంగా కేఎల్ఎన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సహాయ సహకారాలతో అర్హులందరికీ లైసెన్సులు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురికి కొత్త లైసెన్సులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కొమ్మ గాని వెంకటేశ్వర్లు, గుర్రం కృష్ణ, గుర్రం పెద్ద కృష్ణ, కొమ్మ గాని పాపయ్య, ఐల రమేష్, ఉపేందర్, శ్రీనివాసు, పృథ్వీ,సూర్యనారాయణ, లచ్చయ్య,పూర్ణచంద్రరావు, రాములు, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె నోటీసిస్తున్న జేపసీ మండల కమిటీ

మునగాల 28 జూన్ (వాయిస్ టుడే ): గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేయాలని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం. ప్రభుత్వం డిమాండ్ చేశారు. మునగాల :- తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జె ఎసి ఆధ్వర్యంలో ఎం పి ఓ భూపాల్ రెడ్డి కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. బుధవారం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చెయ్యాలని పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంపు చేయాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కరోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శు లుగా నియమించాలని,పి ఆర్ సి లో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయితీ సిబ్బందికి రూ 19,500 లు చెల్లించాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడుకున్న సమ్మె నోటీసును ఇవ్వటం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురమ్మ, రాములమ్మ, మౌనిక,మామిడి వెంకన్న, శ్రీను, రఘు,బజారు, ముత్తయ్య, వీరబాబు, సైదులు, నాగరాజు, సీతారాములు, ఇంకా వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పశువుల దొడ్డికి నిలయంగా మారిన హౌసింగ్ బోర్డు క్రీడా ప్రాంగణం

## క్రీడా ప్రాంగణం బోర్డు ను పీకేసి చెరువులో పడేసిన వైనం

### ప్లే గ్రౌండ్‌ను కబ్జాదారుల నుండి కాపాడలని మంత్రికి..మేయర్‌కు వినతి

కరీంనగర్, జూన్ 28( వాయిస్ టుడే): క్రీడాకారులకు చేయూతనిచ్చి వారికి సకల సౌకర్యాలు కల్పించి వారిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ప్రత్యేకమైనటువంటి నిధులను కేటాయించి క్రీడా మంత్రిత్వ శాఖ ద్వారా గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తే మన నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల గ్రామీణ క్రీడా ప్రాంగణం ప్రైవేటు వ్యక్తుల చేతిలో నలిగిపోతుంది. నగరంలోని ఏడవ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల గ్రామీణ క్రీడా ప్రాంగణం కాస్త పశువుల దొడ్డిగా, కారు పార్కింగ్ కేరాఫ్ అడ్రస్ గా మారింది. హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొందరు ప్రైవేటు వ్యక్తులు కావాలని ఆట స్థలాన్ని పశువులదొడ్డి కోసం, కారు పార్కింగ్ కు షెడ్డు వేసి పెత్తనం చలాయిస్తున్నారు. ఆటలు ఆడే క్రీడాకారులను బెదిరింపులకు గురి చేస్తున్నారు. ప్రశ్నించే ఆటగాళ్లపై దాడికి యత్నిస్తున్నారు. వారిపై జులుం చేసి, పోలీసు కేసుల పేరుతో బెదిరింపులకు దిగుతున్నారు. కాపు వాడ, మారుతి నగర్, శాసహబ్ మొహాల్ల, గాయత్రీ నగర్, లక్ష్మీ నగర్, కృష్ణా నగర్, అశోక్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీలో వాసుల సౌలభ్యం కోసం సుమారు 5.30 లక్షల వ్యయంతో క్రీడాకారులకు వెసులుబాటు కల్పించేందుకు,



తేదీ:-02.06.2022 రోజున రాష్ట్ర పౌర సరఫరాలు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ ఆకుల పద్మ కలిసి ప్రారంభించారు. ఇట్టి క్రీడా ప్రాంగణంలో ఖోఖో పోల్స్, వ్యాయామం కోసం బార్ ను, క్రీడా ప్రాంగణం బోర్డు ను ఏర్పాటు చేశారు. ఈ గ్రౌండ్లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర ఆటలు




ఆడుతున్నారు. ఉదయం, సాయంత్రం వాకింగ్ కోసం వినియోగిస్తున్నారు. కానీ గత రెండు రోజుల క్రితం ఏకంగా క్రీడా ప్రాంగణం పెద్ద బోర్డును సమ్మక్క సారక్క చెరువులో పడేశారు. ఇది గమనించిన కొందరు స్థానిక యువకులు, క్రీడాకారులు బోర్డును తీసుకొచ్చి గ్రౌండ్ లో పెట్టారు. కొందరు ప్రయివేటు వ్యక్తులు స్వార్థంతో క్రీడా ప్రాంగణం స్థలాన్ని తమ స్వంతానికి వాడుకునేందుకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డును తొలగించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఆట స్థలంలో ఆటలు ఆడుకోకుండా అడకుంటూ, ప్రయివేటు వ్యక్తులు తమ స్వంత అవసరాల కోసం వాడుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, రోజు వచ్చి ఆటలు ఆడే క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. గ్రౌండ్లో వేసిన కారు పార్కింగ్ కు, పశువుల దొడ్డికి వేసిన షెడ్డును తొలగించాలని, ఆటలు ఆడే క్రీడాకారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ప్రయివేటు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## క్రీడా సామాగ్రిని అందించిన వాల్మీకి ఫౌండేషన్

చేవెళ్ల, జూన్ 28 (వాయిస్ టుడే) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనవాడలో వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని,సమాజిక కార్యకర్త,ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ చేతుల మీదుగా మండల విద్యాధికారి,మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అక్బర్ గారికి అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ సయ్యద్ అక్బర్ మాట్లాడుతూ ఆటలు విద్యార్థుల శారీరకఅభివృద్ధికి,మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని, దాతలు అందించిన నాలుగు రకాల క్రీడా సామాగ్రి క్రికెట్ సెట్స్,బ్యాట్మెంటన్ సెట్స్,ఫుట్ బాల్స్, టెన్నికాయిట్స్,ని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవలని కోరడం జరిగింది.చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో అవసరమని గుర్తించి వాల్మీకి ఫౌండేషన్ వారు ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థుల కోసం క్రీడా సామాగ్రి,అందివ్వడం అభినందనీయమని తెలియజేశారు.గత సంవత్సరం నుంచి వాల్మీకి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు,బ్యాగులు, స్టేషనరీ,సైకిళ్లు అందించడం జరుగుతుందనీ,పేద విద్యార్థులకు ఇంతటి మేలు చేకూర్చుటకు వాల్మీకి ఫౌండేషన్ తో కలిసి పని చేస్తున్న మన ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ సేవలు కూడా మరువలేనివని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నర్సింగ్ రావు,తిరుపతి రెడ్డి,శ్రీనివాస్,ప్రభాకర్, లలిత,పద్మ,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాథ రథయాత్ర

### పాల్గొన్న మంత్రి గంగుల ,మేయర్ సునీల్



కరీంనగర్, జూన్ 28( వాయిస్ టుడే): కరీంనగర్ తెలంగాణ చౌక్ లో ఇస్కాన్, ప్రజ్ఞా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సుభద్రా బలభద్ర సమేత జగన్నాథరథయాత్ర వైభవంగా జరిగింది. వందలాది మంది రథాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు నిర్వాహక సంస్థల బాధ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. ఎంతో కన్నుల పండుగగా రథ యాత్ర రామ్ నగర్ నుండి ప్రారంభమై కనకమ్మ తోట, తెలంగాణ చౌక్, గాంధీ రోడ్ మీదుగా వైశ్య భవన్, టవర్ సర్కిల్ వరకు భక్తి శ్రద్ధలతో పుర ప్రజలు యాత్రలో పాల్గొనగా కన్నుల పండుగగా సాగింది.


## అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్ చేసిన జిల్లా మైనింగ్ ఎడి సైదులు




వేములవాడ జూన్ 27 (వాయిస్ టుడే): బుధవారం అగ్రహారం గుట్ట ప్రాంతం నుండి అక్రమంగా టిప్పర్ నంబర్ టీఎస్ 12 యుబి 7776 గల వాహనం మట్టి తరలిస్తున్నట్లు ఏడి దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఏడి సంబంధిత టిప్పర్ సీజ్ చేసివేములవాడ బస్ డిపోకు తరలించారు. జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడి సైదులు స్పష్టం చేశారు.

## గేదెలను తరలిస్తున్న వాహనం సీజ్

### గేదెలతో పాటు గేదె దూడలను గోశాలకు తరలింపు



రఘునాథపల్లి, జూన్ 28, (వాయిస్ టుడే): హన్మకొండ జిల్లా అయిలోని అంగడిలో కొనుగోలు చేసిన అయిదు గేదెలు, అయిదు గేదె దూడలను హైదరాబాద్ కు తరలిస్తున్న అశోక్ లీల్యాండ్ వాహనాన్ని వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న మండలంలోని కోమల్ల టోల్ ప్లాజా వద్ద పోలీసులు బుధవారం సీజ్ చేశారు. కోమల్ల టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో గేదెలు, గేదె దూడలను పరిమితికి మించి వాహనంలో కుక్కి తీసుకెళ్తుండటాన్ని గమనించిన పోలీస్లు వాహనాన్ని సీజ్ చేశారు. జంతు సంరక్షణ చట్టం ప్రకారం డ్రైవర్ను అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. వాహనంలో ఉన్న గేదెలతో పటు గేదె దూడలను యాదాద్రి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గోశాలకు తరలించారు. వాహనంలో పరిమితికి మించి గేదెలతో పాటు గేదె దూడలను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## జులై మూడవ వారంలో ఛలో హైదరాబాద్ సభ విజయవంతం కోసం చేవెళ్ల ముఖ్య కార్యకర్తల సమావేశం



చేవెళ్ల..జూన్ 28 (వాయిస్ టుడే) : ఈరోజు జరిగిన చేవెళ్ల నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం శంకర్ పల్లి మండల కేంద్రము మణి గార్డెన్ ఫంక్షనల్ లో చేవెళ్ల నియోజవర్గ నాయకులు శంకర్ పల్లి మండల ఇంచార్జి కాడిగల్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న శ్రీ మంద కృష్ణమాదిగ గారు మాట్లాడుతూ జులై నెలలో జరిగే ఛలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని ఈ సభ ద్వారా రాష్ట్రానికి కేంద్రానికి దిమ్మ తిరగాలని మంద కృష్ణమాదిగ గారు పిలుపునిచ్చారు,ప్రతి ఇంటి నుండి ప్రతి గడప నుండి మాదిగ బిడ్డలు రావాలని పిలుపనిచ్చారు, ఎస్సీ వర్గీకరణ విషయం లో రాష్ట్రం లో బి ఆర్ ఎస్ పార్టీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలూ విఫలమయ్యాయని అన్నారు,అధికారంలో కి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి దళితులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు,ఇప్పటికైనా ఎస్ సి వర్గీకరణ జరపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ది చెబుతామని అన్నారు,వృద్ధులు, వితంతువులు,వికలాంగులకు పింఛన్లు పెంచిన ఘనత ఎమ్మార్పీఎస్

దాని గుర్తు చేశారు.అలాగే అనాథ పిల్లల సంరక్షణ చూసుకుంటానని చెప్పి అనాదలను మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేవెళ్ల నియోజకవర్గ నాయకులు ప్రవీణ్ కుమార్ మాదిగ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ నరసింహ కో కన్వీనర్ కృష్ణ ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ బాబు శంకర్పల్లి మండల ప్రధాన కార్యదర్శి శివ శంకర్ మాదిగ, నాయకులు వంశీ,మనోజ్,శ్రీకాంత్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, పెంటయ్య,రాంచందర్, శ్రీనివాస్, జనార్ధన్,గణేష్,సతీష్ చేవెళ్ల నియోజవర్గ నాయకులు తదితరలు పాల్గోన్నారు.

## జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు ఇన్స్పెక్టర్లకు డిఎస్పీలుగా పదోన్నతి

### పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్





జగిత్యాల (వాయిస్ టుడే): జగిత్యాల జిల్లా లో ఇన్స్పెక్టర్లుగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డీఎస్పీలుగా పదోన్నతి పొందిన రాజశేఖర్ రాజు, శ్రీనివాస్ బుధవారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని ఎస్పీ అన్నారు.



## విద్యార్థులకు బస్ పాసులు పంపిణీ

వేములవాడ, జూన్ 27 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ జన్మదిన సందర్భంగా 100 మంది స్కూల్ విద్యార్థులకు బుధవారం బస్ పాసులు విరాళంగా అందజేశారు. వేములవాడ పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వందమంది విద్యార్థులకు డిపో మేనేజర్ మురళి, స్కూల్ ప్రిన్సిపాల్ అలాగే బిజెపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ ఆర్. సంతోష్ బాబు బిజెపి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. విద్యార్థులకు బస్ పాసులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నామాల శేఖర్, బిజెపి నాయకులు, విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు ఉన్నారు.

## దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే రఘునందన్ రావు విజ్ఞప్తి

18 సంవత్సరాల వయసు నిండి డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి వారందరికీ ఇదొక సువర్ణ అవకాశం మీ ఆధార్ కార్డు, రెండు ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్ లేదా టెన్త్ క్లాస్ మెమో వీటితో ఒక దరఖాస్తు రాసి తేదీ 29 జూన్ 2023 నుండి 5 జూలై 2023 సాయంత్రం 5 గంటలలోపు దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీ దరఖాస్తును సమర్పించగలరు. లైసెన్స్ ఫీజు మొత్తం నా కార్యాలయం నుంచి చెల్లించి మీకందరికీ ఉచితంగా సిద్దిపేట ఆర్టీవో కార్యాలయం నుండి లైసెన్సులు ఇప్పించబడును. ఈ అవకాశాన్ని దుబ్బాక నియోజకవర్గం లోని యువతి యువకులందరూ సద్వినియోపరుచుకోగలరని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.




## లక్ష బిక్ష వద్దు బీసీ బంధు ముద్దు

కరీంనగర్, జూన్ 28( వాయిస్ టుడే): లక్ష బిక్ష వద్దు బీసీ బంధు ముద్దు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ అన్నారు.కరీంనగర్ వాగేశ్వరి డిగ్రీ కళాశాల లో జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన బీసీల రాజకీయ బాట సమావేశంలో రవికృష్ణ మాట్లాడుతూ బీసీల వాట ఎవడు ఇచ్చే బిక్ష కాదు అది మా హక్కు ఇవ్వకుంటే దంచి తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనాభా దామాషా ప్రకారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ లకు సీట్లు కేటాయించాలని కోరారు.కేంద్రం లో బీసీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ,బీసీ ల జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ విద్యార్థి కేంద్ర సంఘం అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ 10 వేయిల ర్యాంక్ నిబంధన ఎత్తివేయాలని బీసీ లకు కూడా పూర్తి ఫీజ్ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఎవరికి లేని క్రిమిలేయర్ బీసీలపై ఎందుకు అని అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్రాల పై యుద్ధం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి ఎస్ ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాజుల నాగరాజు, ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ యాదవ్,విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ ,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేందర్, కాయితోజూ బ్రహ్మచారీ, జిల్లా కార్యదర్శులు కోల అంజయ్య, కొట్టే రవీందర్,అధికార ప్రతినిధులు పెంట శ్రీనివాస్, దుంపట మురళి, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషి, యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు కాస రాజు,నాయకులు బండారి శేకర్,బియ్యాన్ని తిరుపతి, బోయిని ప్రశాంత్,ఆకుల సురేష్,అజయ్ పాల్గొన్నారు.




## యాదాద్రి భువనగిరి జిల్లా ఘనంగా పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం

భువనగిరి (వాయిస్ టుడే): యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి జిల్లా అధ్యక్షునిగా తిరందాస్ ధనంజయను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి పట్టణం లో ఈరోజు ప్రమాణ స్వీకార మహోత్సవం అంగరంగ వైభవంగా కుల పెద్దల సాక్షిగా వివిధ మండలాల నుండి వచ్చిన పద్మశాలీల ముందట ప్రమాణ స్వీకారం చేసారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లాల మార్గదర్శకులు సిరిపోలు వెంకటపతి హాజరయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తడక రమేష్, ఉపాధ్యక్షులుగా బాల్ లింగం, ప్రధాన కార్యదర్శి రాపోలు వీర మోహన్ లు ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ఎన్నికైన తిరందాస్ ధనుంజయ మాట్లాడుతూ నేతన్నలకు ఏ ఆపద వచ్చినా, జిల్లాలో చదువుకునే పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి భువనగిరి పట్టణ జిల్లా సలహాదారులు గౌరవాధ్యక్షులు సుంచు నాగభూషణం, బడుగు నరసింహ, పట్టణ అధ్యక్షుడు బింగి బిక్షపతి, కోశాధికారి బింగి రాములు మరియు అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొనిన్నారు.

## పలు కాలనీలో పర్యటిస్తూ సిసి రోడ్డు అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్



మెదక్ తూప్రాన్ (వాయిస్ న్యూస్): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులలో భాగంగా 16వ వార్డులో జరుగుతున్న సిసిరోడ్డు, అండర్ డ్రైనేజీ పనులను పలు కాలానీలలో పర్యటిస్తూ పరిశీలించి గుత్తే దారులకు తగు సూచనలు చేసిన గౌరవ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్. వర్షాకాలం మొదలైన సందర్భంగా పనులను త్వరగా పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా చూసి నాన్యత విషయం లో రాజీ పడితే చట్ట పరమైన చర్యలు తీసుకొవాలని తెలిపినారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ మోహన్ గారు, A.E ఏఈ సాయిరాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ 16వ వార్డు అధ్యక్షులు బుక్క విజయ్,రిపోర్టర్ వేణు, శ్రీనివాస్ గౌడ్, వార్డు నాయకులు మున్సిపల్ సిబ్బంది దుర్గయ్య,మధు, మహేష్, వేదంత్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అరచకాలకు పాల్పడే వారికి ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదు

## సైకో, షడిస్టును ఎమ్మెల్సీగా నియమించడం విడ్డూరం!

## చిల్లరగాళ్లకు భయపడే ప్రసక్తే లేదు

## హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్




రఘునాథపల్లి, జూన్ 28, (వాయిస్ టుడే) చిల్లరగాళ్లు చేసే తాటాకు చప్పలకు భయపడే ప్రసక్తే లేదని, అందరికి ప్రజాస్వామ్యబద్దంగా రక్షణ ల్పించాల్సిన బాధ్యత సిఎం కేసీఆర్ దేనని, ఒక సైకో.. శాడిస్ట్ ను ఎమ్మెల్సీగా నియమించి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజాస్వామ్య విలువలను మంటగలపడం ఎంతవరకు సమంజసమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. రఘునాథపల్లి మండలం నిడిగొండలో ముదిరాజ్ సంఘం నాయకులు ఈటెల రాజేందర్ కు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి వరంగల్ కు వెళ్తున్న క్రమంలో జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామంలో బుధవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను సిఎం కేసీఆర్ నియమించిన సైకో ఎమ్మెల్సీ తిట్టడం.. కొట్టడం.. బెదిరించడం పరిపాటిగా మారిందని, ఈ విషయమై పోలీసు ఉన్నతాధికారులకు తెలిపిన పట్టించుకోని దాఖలాలు ఉన్నాయన్నారు. మా ఓపికను, సహనాన్ని, మంచితనాన్ని సంస్కారం. సభ్యతలేని ఈ చిల్లరగాళ్లు పరిహాసం చేస్తే చెప్పులు మెడకేసి తిప్పుతామని హెచ్చరించారు. తనపై స్వయంగా సిఎం కేసీఆర్ ఇబ్బందులకు గురిచేయ్యాలని సైకో. శాడిస్ట్ ఎమ్మెల్సీకి మద్దతు తెలపడం విచారకరమని, ఈ రోజు హుజురాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అంటే బి.అని అసహ్యంచ కుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం నిజాయితీ, చిత్తశుద్ధి ఉన్న విచారణ జరిపించి అరాచాకాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజలు తాత్కాలికంగా భయపడ్డట్టు "ఉన్న సందర్భం వచ్చినప్పుడు మాత్రం పాలకులకు కర్రు కాల్చి వాత పెడతారనేది పచ్చి నిజమన్న సత్యాన్ని వారు

గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలపై అరాచకాలు, దాడులకు పాల్పడే వారికి ప్రజా క్షేత్రంలో ప్రజల ఆగ్రహానికి గురై తగిన శిక్ష అనుభవించక తప్పదని, అందుకు చిల్లరగాళ్లు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా. అధ్యక్షుడు అరుట్ల దశమంత రెడ్డి, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, మాచర్ల బిక్షపతి, పిట్టల కుమార్. రాములు, సుధీర్, శ్రీనివాస్, సుధాకర్, పిట్టల సత్యం, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణకు ఒక్కో గ్రామానికి ఒక్కో ప్రత్యేక అధికారి

### - జిల్లా అదనపు కలెక్టర్ బి సత్య ప్రసాద్

రాజన్న సిరిసిల్ల, జూన్ 27 (వాయిస్ టుడే): బుధవారం జిల్లాలోని 255 గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా చేపట్టినటువంటి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించేందుకు స్పెషల్ ఆఫీసర్ అందరికీ, ఎంపీడీవోలకు ఎంపీలకు ఈరోజు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 సంబంధించి అవగాహన కార్యక్రమం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్యం సంబంధించిన కార్యక్రమాలలో ఇప్పటికే పూర్తి అయినటువంటి పనులను పర్యవేక్షించి వాటికి సంబంధించిన నివేదికను జిల్లా అధికారులకు అందించవలసిందిగా తెలియజేయడం జరిగింది గ్రామాలలో తడి పొడి చెత్త సక్రమ నిర్వహణ తడిచేత ద్వారా సేంద్రియ ఎరువు తయారు చేయడం ఎరువును రైతుల విక్రయించడం, పొడి చెత్తను స్క్రాప్ డీలర్లకు విక్రయించి గ్రామపంచాయతీకి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే విధంగా చేయడం అదేవిధంగా గ్రామాలలో మురుగునీటికి సంబంధించి సక్రమ నిర్వహణ చేసుకునే విధంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవడం కమ్యూనిటీ స్థాయిలో డ్రైనేజ్ ఎండింగ్ పాయింట్ లో కమ్యూనిటీ ఇంకుడు గుంత నిర్మాణం పూర్తిచేసే విధంగా చూడాలని గ్రామంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించి బట్టసంచిన వాడుకున్న విధంగా చేయడం మరియు గ్రామంలో క్లీన్ విలేజ్ పరిశుభ్ర గ్రామంలో మలుసుకొని గ్రామంలో నిర్మించుకున్నటువంటి మరుగుదొడ్లను ఏమైనా రిపేర్లు ఉంటే పూర్తి చేసుకొని వాటిని అందరూ వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. సమావేశంలో జెడ్ పి సి ఈ ఓ గౌతమ్ రెడ్డి , డిపిఓ రవీందర్,ఎస్బిఎం కన్సల్టెంట్ సురేష్, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సహకారంతో జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమృద్ధి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ



భువనగిరి, జూన్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి):- అన్ని వర్గాల ప్రజల సహకారంతో జిల్లాలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ బుధవారం నాటికి జిల్లాలో రెండు సంవత్సరాల పదవీ కాలం పూర్తి చేసినందున జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు, కలెక్టరేటు సిబ్బంది ఆయనను కలెక్టరేటు కాన్ఫరెన్స్ హాలులో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన అందరిని ఉద్దేశించి మాట్లాడుతూ,జిల్లా కలెక్టరు నేతృత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో క్షేత్ర స్థాయి నుండి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయని అన్నారు. మండల స్థాయి అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లను భాగస్వామ్యం చేయడంతో జిల్లాలోని 421 గ్రామ పంచాయితీలు,17 మండలాలు, 6 మున్సిపాలిటీలలో క్షేత్రస్థాయి నుండి సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళికాబద్దంగా నిర్వహించబడుతున్నాయని, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామసీమలలో, మున్సిపాలిటీలలో మౌళిక సదుపాయాలు పెరిగాయని, స్వచ్ఛ సర్వేక్షణ్ పనులు చురుకుగా సాగుతున్నాయని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా పచ్చదనం పెరిగిందని, ట్రాక్టర్స్ ట్రాలీల ఏర్పాటుతో పారిశుద్యం పనులు నిరాటంకంగా సాగుతున్నాయని ఆయన అన్నారు. సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన (సాగి) క్రింద మౌళిక వసతులు, కనీస జీవన సదుపాయాల కల్పనలో దేశంలోనే వడపర్తి, కొలనుపాక గ్రామాలు మొదటిగా నిలిచాయని, అలాగే వడపర్తి గ్రామంలో వంద శాతం సురక్ష బీమా చేయించడం జరిగిందని,బయట రాష్ట్రాల సాగి నోడల్ ఆఫీసర్ బృందాలు ఈ గ్రామాలను సందర్శించి స్టడీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో అందరి సహకారం మరువలేనిదని అన్నారు.

# ప్రజలకు సమర్ధవంతమైన సేవాలందించాలి

## గ్రూప్-4 పరీక్ష కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చేయాలి



రాజన్న సిరిసిల్ల, జూన్ 27 (వాయిస్ టుడే): జిల్లా పోలీస్ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన నెలవారి సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ గతంలో నమోదు అయిన కేసులు, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు వాటిపై చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు అడిగారు. పోలీస్ స్టేషన్ ల వారిగా పెండింగ్ కేసుల దర్యాప్తు లు, పురోగతి లు అడిగి తెలుసుకున్నారు. క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్, ప్లాన్ ఆఫ్ యాక్షన్ దర్యాప్తు లో ఉండాలని నేరస్తుల కు చట్ట ప్రకారం పడే శిక్ష తప్పించుకోకుండ రికార్డుల నిర్వహణ, సాక్ష్యాధారాల సేకరణ ఉండాలిని అన్నారు.పెండింగ్ నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసుల విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందని నాన్బెలబుల్ వారెంట్స్ సంబంధిత వ్యక్తులకు జరిచేయడంలో ఎలాంటి జాప్యం కానీ నిర్లక్ష్యంగా వ్యహరించకుండ చూసుకోవాలని అన్నారు. గ్రామాలను అధికారులు విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ సందర్శిస్తూ ప్రజలతో మమేకమౌతూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు.నేరాలు చేసేవారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.చట్టవ్యతిరేక కార్యక్రమాలైన గంజాయి, పేకాట,గుడుంబా మొదలగు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వివిధ సమస్యల్లో ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు పరిష్కరిస్తామని ఇరు వర్గాల వద్ద డబ్బులు వసూలు చేసే వారిపై ఫిర్యాదులు వస్తే వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గురువారం రోజున జరుగు బక్రీద్,తొలి ఏకాదశి పండుగల సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు.జులై 01 వ తేది శనివారం రోజున జరుగు గ్రూప్-4 నియామక పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలని,పరీక్ష కేంద్రాల 144 సెక్షన్ అమలు2 చేస్తూ ప్రత్యేక పోలీస్ నిఘా ఏర్పాటు చేసి అవచనియా సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత నెలలో విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలందించిన 28 అధికారులకు, సిబ్బందికి ప్రశంశ పత్రాలు అందజేసి అభినందించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ నిర్వహించిన సురక్ష దినోత్సవం, తెలంగాణ రన్ తో పాటు 22 వ తేదీ వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్స్ అందజేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ లు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, రవికుమార్, సి.ఐ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



చేవెళ్ల, జూన్ 28 (వాయిస్ టుడే): చేవెళ్ల మండలంలోని పామెన గ్రామంలో వెల్స్పున్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జ్ మరియు పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క శిబిరాన్ని పామెన గ్రామ సర్పంచ్ మల్లా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లడుతూ గ్రామ ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని అందరు వినియోగించు కావాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి మొత్తం 305 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి తో పాటు వెల్స్పున్ ఫౌండేషన్ CSR హెడ్ ఎంబికే సురేఖ, పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ డీజీఎం సుమన్ కుమార్, వెల్స్పున్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య మరియు మహేందర్ రెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా

### పార్టీని పటిష్టం చేయండి అండగా ఉంటా

### అభివృద్ధి సంక్షేమంపై మంత్రి కేటీఆర్ తో చర్చించిన ఎమ్మెల్యే రమేష్ బాబు

వేములవాడ, జూన్ 27 (వాయిస్ టుడే) వేముల వేములవాడ నియోజకవర్గంలో బీ.ఆర్.ఎస్. పార్టీని పటిష్టం చేయాలని ఈసారి కూడా ఎన్నికల్లో విజయం సాధించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపినందుకు కే.టీ.ఆర్ కు ధన్యవాదాలు తెలిపిన శాసనసభ్యులు చెన్నమనేని రమేష్,వేములవాడ నియోజక వర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు మంత్రి కేటీఆర్ తో చర్చించడం జరిగింది. నియోజక వర్గంలో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను ఆగస్ట్ చివరి లోపు, కొత్త వాటిని జూలై మాసం లోపు ప్రారంభం చేసుకోవడం పైన మంత్రి ఆదేశాలను ఇతర మంత్రులకు, జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడి కట్టుదిట్టం చేశారు. వీటిలో ముంపు గ్రామాల సమస్య, కలికోట సూరమ్మ ఎత్తిపోతల పథకం, 5 కోట్లతో వివిధ పెండింగ్ రోడ్లు,(మంగల్లపల్లి రోడ్, ఈదు లింగంపెట్ బై పాస్ రోడ్, తక్కెళ్లపల్లి - మన్నేగూడెం రోడ్, మల్యాల లింకు రోడ్), మరియు కోనారావు పేట మండలం మామిడి పల్లి, బావుసాయి పేట - వెంకటరావు పేట మధ్య బ్రిడ్జీలు, తాండ్రియాల్ - గోవిందారమ్ డబల్ రోడ్, మోహన్ రావు పేట - దేశాయ్ పేట డబల్ రోడ్, ప్రతి గ్రామానికి 30 లక్షల ఎస్.డీ.ఎఫ్ లు వున్నాయి. జులై మాసంలో 4,800 డబల్ బెడ్ రూం ఇండ్లలో భాగంగా వేములవాడ పట్టణానికి 400 మందికి పట్టాలు, ఇళ్ళు,800 మందికి డబల్ బెడ్ రూం ఇండ్లు మొత్తం 1,200 కుటుంబాలకు ఇంటి సమస్యను తీర్చాలని నిర్ణయించడం జరిగింది. సీ.ఎం కేసీఆర్ ఆదేశాల మేరకు 1,100 దళిత బందును అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని మంత్రి కోరారు.త్వరలో 100 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపన, భూమి పూజలకు మంత్రి కేటీఆర్ ఆమోదం తెలిపారు. వీటన్నిటితో పాటు సీ.ఎం.కేసీఆర్ ఆదేశాలకు అనుగుణంగా వేములవాడలో పార్టీని పటిష్టం చేసి ఎన్నికలలో మరోసారి విజయానికి అన్ని కార్యక్రమాలు ముందుండి నిర్వహించాలని కోరారు.



## 20 రోజుల హుండీ ఆదాయం

వేములవాడ, జూన్ 27 (వాయిస్ టుడే) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు హుండీ లెక్కించగా 1కోటి 54 లక్షల 26 వేల,225 రూపాయలు.బంగారం 402 గ్రాముల ,500 మిల్లి గ్రాములు.వెండి.13 కిలోల 100 గ్రాములు సమకూరినట్లు ఆలయ ఈఓ డి.కృష్ణ ప్రసాద్ తెలియజేశారు.

## ఎస్పీగా పదోన్నతి పొందిన జి.చంద్రమోహన్‌కు రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఘన సన్మానం



వేములవాడ, జూన్ 27 (వాయిస్ టుడే): ఎస్పీ గా పదోన్నతి పొంది మొదటిసారిగా రాజన్న ఆలయ దర్శనం కు వచ్చిన కరీంనగర్ అడిషనల్ డిసిపి జి. చంద్ర మోహన్ కు రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం నాయకులు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్, సిరిగిరి శ్రీరాములు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపినారు.

## బక్రీద్ పండుగ సందర్బంగా భువనగిరి పట్టణ ముస్లిం సోదరులతో పీస్ మీటింగ్లలో పాల్గొన్న రాచకొండ భువనగిరి ఏసీపీ సైరెడ్డి వెంకట్ రెడ్డి




భువనగిరి, జూన్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి):- నేడు జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ లో ముస్లిం మైనారిటీ సోదరులతో రాచకొండ సీపీ డి ఎస్ చౌహన్ ఆదేశాల మేరకు శాంతి సమావేశం నిర్వహించిన ఏసీపీ సైరెడ్డి వెంకట్ రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రశాంత వాతావరణం లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ చేసుకోవాలని ఆయన అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ వారినుండి ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడ భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ముస్లింసోదరులకు ముందుగా ఈద్ ముబారక్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లిం సోదరులు చేసుకునే రంజాన్ పండుగ కు కాని బక్రీద్ పండుగ కు కాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్త్ నిర్వహించి ప్రశాంత వాతావరణం లో పండుగలు జరుపుకొనుటకు సహకరిస్తున్న పోలీస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ శాంతి సంఘం సమావేశం లో భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ఇన్స్పెక్టర్అర్జునయ్య.అడ్మిన్ ఎస్ ఐ వెంకటేశ్వర్లు ముస్లిం మైనారిటీ సోదరులు ఖాజా బషీరొద్దీన్ ఈద్గా ఖతీఫ్ ఎండీ ఫారోఖ్,ఎండీ అమీన్ మెమన్,ఎండీ ఇబ్రహీం ఇక్బాల్ చౌదరీ ఎండీ షరీఫ్ ఖాజా అజీమోద్దీన్,ఎండీ ఇంతియాజ్ షేఖ్ మీరా ఎండీ ఇబ్రహీం బియబాని ఎండీ నయీమ్ ఎండీ అమీరొద్దీన్ ఎండీ కాజమ్,ఎండీ అంజాద్ ఎండీ ముజీబ్ ఎండీ జబ్బార్ ఎండీ ఇస్మాయిల్ ఎండీ ఇమ్రాన్,ఎండీ ఇస్తియాక్ తదితరులు పాల్గొన్నారు.